విలేకరులు కావలెను
భారత్ రిపోర్టర్
RNI.APTEL/16364/2023
తెలుగు దినపత్రిక
BHARATH REPORTER

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి:
7668886666

Postal Licenced No: HDP/010/2024-2026

# భారత్ రిపోర్టర్

తెలుగు దినపత్రిక
BHARAT REPORTER

BHARAT REPORTER
RNI.APTEL/2023/88573
TELUGU DAILY NEWS PAPER

సంపుటి : 03 సంచిక : 189 ఎడిటర్.. కొట్లపల్లి ఫౌజియా పేజీలు : 09, వెల . రూ. 1/- గురువారం - 15- అక్టోంబర్ - 2026

## ‘ఓట్ చోరీ’పై పోరు: ఇండియా కూటమి నేతలకు రాహుల్ గాంధీ టీ విందు

- ‘డెమోక్రసీ మార్చ్’, సుప్రీం పిటిషన్ తర్వాత కీలక సమావేశం
- ‘ఓట్ల దొంగతనం’పై ఉమ్మడి పోరాటానికి వ్యూహరచన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా ప్రధాన డిమాండ్
- ఎన్నికల జాబితాలో అవకతవకలపై నిరసన ఉద్ధృతం



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ‘ఇండియా’ కూటమి పోరాటాన్ని మరోస్థాయికి తీసుకెళ్తున్నారు. సోమవారం ‘డెమోక్రసీ మార్చ్’ పేరిట భారీ ప్రదర్శన, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విపక్షాలు, మిగతా 2లో

## సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి

- దేశంలో తొలిసారిగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ‘బ్లూమ్ బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్’ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.
- ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోందని చెప్పారు



దేశంలో తొలిసారిగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ‘బ్లూమ్ బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్’ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోందని చెప్పారు. ఈ వేదికను ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందిస్తూ.. మిగతా 2లో

## వైఎస్ జగన్‌తో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ల భేటీ

### వైఎస్ జగన్‌ను కలిసిన కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు

- వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు.
- జిల్లాల వారీగా వైఎస్ జగన్.. ముఖాముఖి నిర్వహిస్తున్నారు.
- తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసంలో కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిసి ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం అందించారు.



వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. జిల్లాల వారీగా వైఎస్ జగన్.. ముఖాముఖి నిర్వహిస్తున్నారు. మిగతా 2లో

## ఏజెన్సీ కానిస్టేబుల్ పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



ఫారెస్ట్ గ్రౌండ్‌లోనే ఇల్లందు దసరా వేడుకలు

గత నోటిఫికేషన్లలో అమలు చేసి..

ఇప్పుడు ఎందుకు ఇవ్వరు?

తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీలో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీలో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మిగతా 2లో

## ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం

### గ్రామీణాభివృద్ధికి రహదారుల బలోపేతం కీలకం

- ఆత్మకూరులో రూ. 8.91 కోట్లతో నాలుగు లేన్స్ రహదారి అభివృద్ధి
- వీర్లగుడిపాడు వంతెన నిర్మాణానికి చర్యలు వేగవంతం
- రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం
- నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.



నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆత్మకూరులో నూతన బైపాస్ రోడ్డును వర్చువల్‌గా పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ కార్య

## బీసీల రక్షణ కోసం త్వరలో కొత్త చట్టం



- బీసీలకు రక్షణ కల్పించేందుకు త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
- బీసీల రాజకీయ, ఆర్థిక, విద్య సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

బీసీలకు రక్షణ కల్పించేందుకు త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు భూగర్భ గనులు, మిగతా 2లో

## చంద్రబాబుతో సమావేశం.. తమిళనాడుకు నీటి విడుదలపై విజయ్ కీలక విజ్ఞప్తి

- వికాస్ మర్మత్‌పై క్రిమినల్ కేసు.. నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను ఆదేశించిన ఏపీ సీఎం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు.
- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు.
- తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు.
- ఈ సంవత్సరం చెన్నైకి 4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది.
- ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు.
- విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.
- ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే ‘గోదావరి-కావేరి నదుల అనుసంధానం’ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది

### కనకదుర్గమ్మను దర్శించుకున్న తమిళనాడు సీఎం విజయ్



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు. తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు. ఈ సంవత్సరం చెన్నైకి మిగతా 2లో

## చంద్రబాబు అండతోనే అధికారుల బరితెగింపు




- తాజాగా ‘కుడా’ పీడీ వ్యవహారమే ఒక ఉదాహరణ
- తాగి తందనాలాడుతూ పోలీసులపైనే దాడులా!
- బెంగళూరులో ఐఏఎస్ వికాస్ మర్మత్ అనైతిక ప్రవర్తన
- ఆయన్ను కాపాడేందుకు చంద్రబాబు ప్రయత్నం

తాడేపల్లి: చంద్రబాబునాయుడి అండదండలు ఉన్నాయన్న ధీమాతోనే రాష్ట్రంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో పాటు కేంద్ర సర్వీసుల అధికారులు సైతం అవినీతి, అరాచకాలకు పాల్పడుతూ పక్క రాష్ట్రాల్లో కూడా బరి తెగిస్తున్నారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. సాక్షాత్తు సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం మిగతా 2లో

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?




- మార్కెట్లను దెబ్బతీశారు.. ప్రజల జీవనం అస్తవ్యస్తం చేశారు
- ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ

ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. మిగతా 2లో

## త్వరలో సింగరేణి కార్మికులకు సొంతిల్లు

- సింగరేణి కార్మికులకు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్
- ‘నెహ్రూ కాలనీల’ పేరుతో క్వార్టర్ల నిర్మాణం
- సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- సింగరేణి కార్మికుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు.
- పెండింగ్‌లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు.
- కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ‘నెహ్రూ కాలనీల’ పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు.

### 15 రోజుల్లో కారుణ్య నియామకాలు'.



సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు. ఇవాళ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రజాభవన్ లో మీడియాతో ఆయన మాట్లడారు. ఇక నుంచి సింగరేణి కార్మికులకు మెడికల్ ఇన్ వాలిడేషన్ ఆయా ఏరియా ఆసుపత్రిలోనే మిగతా 2లో

## మరోసారి చెపుతున్నా.. అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర



- కొత్త పార్టీ ఏర్పాటుపై స్పష్టత ఇచ్చిన విజయసాయిరెడ్డి
- దసరా నాటికి పేరు, జెండా, ఎజెండా సిద్ధమవుతాయని ప్రకటన
- రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటే తన లక్ష్యమన్న విజయసాయి
- గత ఎన్నికల తర్వాత వైసీపీకి దూరమైన విజయసాయి

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన రాజకీయ భవిష్యత్‌పై మరో ప్రకటన చేశారు. ఆయన త్వరలోనే పార్టీ పెట్టబోతుండడం తెలిసిందే. అందుకు తగిన సన్నాహాలు జోరుగా సాగుతున్నాయని వెల్లడించారు. రాజకీయాల్లో తనది బాల్ థాకరే (శివసేన వ్యవస్థాపకుడు) వంటి పాత్రేనని, అధికారం యువతరానిదే (జెన్-జీ) అని తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. “పార్టీ పేరు, జెండా, ఎజెండా ఈ పవిత్ర దసరా మిగతా 2లో

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్
తెలుగు దినపత్రిక
BHARAT REPORTER



## 'ఓట్ చోరీ'పై పోరు: ఇండియా కూటమి నేతలకు రాహుల్ గాంధీ టీ విందు

మంగళవారం కీలక సమావేశం నిర్వహిస్తున్నాయి. రాహుల్ గాంధీ తన నివాసంలో ఇండియా కూటమి ఎంపీలు, పౌర సమాజ సభ్యులు, విద్యార్థి సంఘాల నేతలకు టీ విందు ఏర్పాటు చేశారు.మంగళవారం సాయంత్రం 4 గంటలకు న్యూఢిల్లీలోని 5, సునేహ్రీ బాగ్ రోడ్‌లోని తన నివాసానికి రావాల్సిందిగా రాహుల్ గాంధీ స్వయంగా నేతలను ఆహ్వానించారు. ఇండియా కూటమి నేతల సంయుక్త ప్రెస్ కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత ఈ టీ విందు సమావేశం జరగనుంది. 'ఓట్ల దొంగతనం' (ఓట్ చోరీ) ఆరోపణలపై ఉమ్మడి నిరసన వ్యూహాన్ని ఖరారు చేయడం, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేయడం వంటి అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం.అంతకుముందు సోమవారం, ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' జరిగింది. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, డి.రాజా, సుప్రియా సూలే వంటి అగ్రనేతలు హాజరైన ఈ ర్యాలీని పోలీసులు భగవాన్ దాస్ రోడ్ వద్ద బారికేడ్లతో అడ్డుకున్నారు. అనంతరం నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లి, ఎన్నికల కమిషన్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలపై పిటిషన్ దాఖలు చేశారు.అయితే, ఈ అంశం సబ్ జుడీస్ (కోర్టు విచారణలో వుండడం) కావడంతో నేతలతో సమావేశమయ్యేందుకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరాకరించారు. ఈ నేపథ్యంలో, ఎస్ఐఆర్‌లో జరిగిన అవకతవకలపై తమ పోరాటాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని విపక్ష కూటమి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టీ సమావేశం భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయనుంది.

## సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి

సదస్సు నిర్వహణకు సరైన సమయం, సరైన స్థలాన్ని ఎంచుకున్నారని అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారతదేశాన్ని ఈ సందర్భంగా ఆయన 'మదర్ ఆఫ్ డెమోక్రసీ' అని అభివర్ణించారు.సాంకేతిక పరిజ్ఞానం, డేటా, నూతన ఆవిష్కరణలు కేవలం కొద్దిమంది వర్గాలకే పరిమితం కాకూడదని ప్రధాని స్పష్టం చేశారు. డిజిటల్ విప్లవం లక్షలాది మంది సామాన్యులకు కొత్త అవకాశాలను కల్పించాలని ఆకాంక్షించారు. 'సాంకేతికత కేవలం సౌకర్యం కాదు.. ఇక్కడి నుంచే ఎనర్జీ సాధికారత అనే నూతన ఆలోచన పుట్టింది. విద్యుత్తును అందరికీ అందుబాటులోకి తేవడమే కాకుండా దాన్ని ప్రజలు ఎలా సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నారనేది ఇక్కడ అత్యంత ముఖ్యం' అని వివరించారు.దేశంలో లభిస్తున్న చవకైన మొబైల్ డేటా కారణంగా చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా డిజిటల్ లెర్నింగ్ సులభంగా అందుబాటులోకి వచ్చిందని మోదీ తెలిపారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సామాన్యుడికి విద్య, వైద్యం, సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని స్పష్టం చేశారు.ప్రభుత్వాల పాత్రపై మోదీ స్పందిస్తూ..'ప్రభుత్వానికి అధికారం ఉన్నప్పటికీ పౌరులను వ్యవస్థపై ఆధారపడేలా చేయడం దాని ఉద్దేశం కాకూడదు. ప్రజలను స్వయం సమర్థులుగా, శక్తివంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం' అని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో సాధించిన ఆర్థిక ప్రోత్సాహకాల వల్ల ఏకంగా 25 కోట్ల (250 మిలియన్ల) మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని గణాంకాలతో వివరించారు.భారత్ చేపడుతున్న ఆర్థిక, పాలనా సంస్కరణలు వేగంగా ముందుకుసాగుతున్నాయని.. 'భారత సంస్కరణల ఎక్స్‌ప్రెస్ శరవేగంగా దూసుకెళ్తోంది. ఈ సంస్కరణలు ఏదో ఒత్తిడి వల్లనో, బలవంతం వల్లనో చేపట్టినవి కావు.. ఇవి అపార నమ్మకంతో సాగుతున్నాయి' అని తెలిపారు. 'మేము ఎవరి పురోగతినో అడ్డుకొని లేదా ఇతరుల ఖర్చుపై ఎదగడం లేదు; ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోంది' అని స్పష్టం చేశారు.

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?

తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు. దేశంలో అరాచకం సృష్టించేందుకు, రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీతో పాటు కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వారం రోజులుగా ఢిల్లీలో నిరసనల పేరిట వీరంతా కలిసి చేస్తున్న డ్రామాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యం పేరుతో పరమ అసహ్యంగా వ్యవహరిస్తూ, దేశ ప్రతిష్టను మంటగలిపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, అజిత్ దోబల్, ఆర్ఎస్ఎస్ చీఫ్‌లను టార్గెట్ చేస్తూ ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాయని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ సర్కార్‌ను కూలదోయడమే తమ లక్ష్యమని చెప్పడంలో తప్పు లేదేని, కానీ దానికోసం నైతిక విలువలను వదిలిపెట్టి రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టుల నేతృత్వంలోని ఈ ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా తీర్పులు రాలేదనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దెదిగాలని అనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు.ఈ సందర్భంగా కమ్యూనిస్టుల పాత్రను ఎత్తిచూపుతూ.. దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ఇలాంటి ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతిన్నదని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దసరా, దీపావళి, నవరాత్రుల సీజన్ సమయంలో చిన్న చిన్న దుకాణదారులు పండుగ వస్తువులు కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొందని వాపోయారు. ఉద్దేశపూర్వకంగా, కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల రోజువారీ జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారని, విదేశీ శక్తులతో కలిసి దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను భగ్నం చేసే ప్రయత్నం చేస్తున్నారనీ ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.

## మరోసారి చెపుతున్నా.. అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర

పర్వదినాల్లో సిద్ధం అవుతున్నాయి" అని వెల్లడించారు. తాను పార్టీ పెట్టవద్దని కోరుకునే వారు చేస్తున్న చౌకబారు ప్రచారాలకు విలువివ్వాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటుగానే తన పార్టీ ఆవిర్భవిస్తుందని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో మెరికల్లాంటి కొత్త నాయకత్వాన్ని తయారు చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. "మరోసారి చెపుతున్నా... అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర" అని తన పోస్టులో వివరించారు.గత సార్వత్రిక ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి వైసీపీకి దూరమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత పార్టీకి రాజీనామా చేసి, కొంతకాలం వ్యవసాయంపై దృష్టి సారించారు. ఆయన వేరే పార్టీలో చేరతారంటూ ప్రచారం జరిగినా, వాటన్నింటినీ తోసిపుచ్చుతూ సొంతంగా పార్టీ పెట్టడానికే మొగ్గు చూపారు. తాజా పోస్టుతో విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాల్లో తన తదుపరి అడుగులను ఖరారు చేసినట్టయింది

## బీసీల రక్షణ కోసం త్వరలో కొత్త చట్టం

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీసీల రాజకీయ, ఆర్థిక, విద్య సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆనాడు అన్న ఎన్టీఆర్ బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే.. వాటిని నేడు సీఎం చంద్రబాబు నాయుడు 34 శాతానికి పెంచారని వివరించారు.కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 40 శాతానికిపైగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తుందని వివరించారు. వైసీపీ పాలనలో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి కుదించారని మండిపడ్డారు. దీంతో 16,800 మంది బీసీలు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సర్వే నిర్వహించిందని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోతే రూ.12,500 కోట్ల ఆర్థిక సంఘం నిధులు కోల్పోయే ప్రమాదం ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కల్లు గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయింపులు చేసినట్లు గుర్తు చేశారు. చేనేత కార్మికులకు నేతన్నల సేవలో.. పథకం ద్వారా ఏటా రూ.25 వేల సాయంతోపాటు వారి మగ్గాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు జీవో నంబర్ 217 రద్దు చేశామని తెలిపారు. వారి సంక్షేమం కోసం మత్స్యకారుల సేవలో పథకాన్ని అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ పాలనలో బీసీ నాయకత్వాన్ని అణచివేసే ప్రయత్నాలు జరిగాయని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు.

## చంద్రబాబు అండతోనే అధికారుల బరితెగింపు

వహిస్తున్న 'కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ' (కుడా) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)గా పని చేస్తున్న ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ బెంగళూరులోని పబ్‌లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ, విచారణకు వచ్చిన పోలీసులు, కస్టమర్లపై దాడికి దిగడమే ఈ ప్రభుత్వ అరాచక పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని ఆయన మండిపడ్డారు. తన దోపిడీ కోసం అధికారులను, కార్యకర్తలను విచ్చలవిడిగా వదిలేసిన చంద్రబాబు.. చివరకు అలాంటి సంఘవిద్రోహ ప్రవర్తన కలిగిన అధికారులను కాపాడేందుకు స్వయంగా రంగంలోకి దిగడం దుర్మార్గమని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు.రాష్ట్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలనే కాకుండా ఐఏఎస్ లాంటి ఉన్నత స్థాయి అధికారులను కూడా రౌడీల్లా తయారు చేసిన ఘనత ముమ్మాటికీ చంద్రబాబునాయుడిదే. ఆదర్శప్రాయంగా నిలవాల్సిన కేంద్ర సర్వీసు అధికారులు ఇంత బజారు స్థాయికి దిగజారి గూండాల కంటే హీనంగా ప్రవర్తించడం చంద్రబాబు పాలనలోనే చూస్తున్నాం. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పనిచేసే ఒక అధికారి పక్క రాష్ట్రానికి వెళ్లి పబ్‌లో దాడికి దిగడం ఈ ప్రభుత్వ విచ్చలవిడితనానికి అద్దం పడుతోంది.బెంగళూరులోని కావొర్ బార్ అండ్ రెస్టారెంట్ పబ్‌లో మద్యం సేవించి తందనాలాడుతూ, విచారణకు వచ్చిన పోలీసులపై ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ అత్యంత దురుసుగా ప్రవర్తించడమే కాకుండా చేయి చేసుకోవడం, అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటు. పబ్‌లోని కస్టమర్లపై కూడా దాడికి పాల్పడ్డారు. మన వెనుక చక్రం తిప్పుతున్న చంద్రబాబు ఉన్నాడు.

# త్వరలో సింగరేణి కార్మికులకు సొంతిల్లు

జరుగుతుందన్నారు.కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు 'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో దసరా బోనస్ 34 శాతం ప్రకటించిన డిప్యూటీ సీఎం.. సింగరేణికి రూ.1,754 కోట్ల మేర లాభాలు వచ్చాయని, ఒక్కో ఉద్యోగికి రూ. 1,53,912 వస్తుందన్నారు. సింగరేణి శాశ్వత కార్మికులుగా 38 వేల మంది ఉన్నారని మరో 30 వేల మంది కాంట్రాక్ట్ వర్కర్లు ఉన్నాన్నారని చెప్పారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్?కురూ. 5,500 బోనస్ ఇస్తామన్నారు.సింగరేణి కార్మికులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు, కార్మికులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిలో 38,738 మంది పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు 29,715 మంది పని చేస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. మారుపేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోందని.. ఇకపై సింగరేణిలో ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్వాలిడేషన్ పరీక్షలు చేసే సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు.కరోనా సమయంలో విధులకు హాజరుకాకుండా డిస్మిస్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. వన్ టైమ్ ఆప్షన్ కింద వారికి అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. సింగరేణికి చెందిన 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణలో ఉన్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హౌసింగ్ కాలనీ నిర్మించి కార్మికులకు అందిస్తామని.. కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని చెప్పారు. నెహ్రూ హౌసింగ్ కాలనీ పేరిట ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు.ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం మానవీయ కోణంలో తాము నిర్ణయం తీసుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సింగరేణి కార్మికులను బీఆర్ఎస్ దోపిడీ చేసిందని ధ్వజమెత్తారు. సింగరేణి ఎన్నికలు వస్తేనే బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తుకువస్తారా అని ప్రశ్?ంచారు. మారు పేర్ల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని నిలదీశారు. కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ ఏనాడు ఆలోచించలేదని విమర్శించారు. 3389 పోస్టులు సింగరేణిలో భర్తీ చేశామని.. 4237 కారుణ్య నియామకాలు చేపట్టామని తెలిపారు. కోటి రూపాయల బీమా కల్పించి కార్మికులకు అండగా నిలబడ్డామని ఉద్ఘాటించారు. మరోసారి కార్మికులను మోసం చేసేందుకు బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలను గులాబీ పార్టీ ఎందుకు పరిష్కరించలేదని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు.ఇప్పుడు ఉన్న జనాభా ఎంత అని ప్రశ్నించారు. జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతున్నాయి..? అని నిలదీశారు. ఈ విషయంలో ఎవరు సమాధానం చెబుతారని అడిగారు. రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు కూడా మోదీకి ఈ విషయం గురించి ఎందుకు చెప్పట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీ రెండు వర్గాలను తయారు చేస్తోందని.. అనుకూలం ఉన్న వారికి ఓట్లు, ఇతరులను ఓట్లులేని వారిగా తయారు చేస్తోందని ధ్వజమెత్తారు. దేశంలోని పౌరులను మోదీ సర్కార్ రెండు రకాలుగా విడగొడుతోందని మండిపడ్డారు. ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో శాశ్వత విభజనను బీజేపీ తీసుకొస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. సీఈసీపై మరో స్వతంత్ర పోరాటం జరుగుతోందని వెల్లడించారు. జ్ఞానేశ్ గో బ్యాక్ పేరుతో తమ ఆందోళన కొనసాగుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సర్ వ్యతిరేక పోరాటం, మరో స్వతంత్ర పోరాటమేనని.. సైమన్ గో బ్యాక్ పోరాటం లాగే తాము పోరాటం చేస్తామని అన్నారు. ఇన్నాళ్లు సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను ఉపయోగించి ప్రత్యర్థులను అణిచివేశారని మండిపడ్డారు.

## చంద్రబాబుతో సమావేశం.. తమిళనాడుకు నీటి విడుదలపై విజయ్ కీలక విజ్ఞప్తి

4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది. ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు. విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే 'గోదావరి-కావేరి నదుల అనుసంధానం' ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది. నదుల అనుసంధానం ద్వారా భవిష్యత్తులో ఏర్పడే నీటి ఎద్దడిని నివారించవచ్చని, ఇరు రాష్ట్రాల రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు.బెంగుళూరు పోలీసులతో ఏపీ కేడర్ ఐఏఎస్ వికాస్ మర్మత్ ఘర్షణ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంగళవారం వికాస్ మర్మత్ ఘర్షణ వ్యవహారం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని సీఎస్‌కు సీఎం స్పష్టం చేశారు. 2019 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ కేడర్ అధికారి వికాస్ మర్మత్. ప్రస్తుతం సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు.

ఇంద్రకీలాద్రిపై వెలసిన విజయవాడ కనకదుర్గమ్మను తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ దర్శించుకున్నారు. ఈరోజు(మంగళవారం) దుర్గమ్మ సన్నిధికి చేరుకున్న విజయ్‌కు దుర్గగుడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు అన్నపూర్ణా దేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను తమిళనాడు సీఎం దర్శించుకున్నారు. అనంతరం విజయ్‌కు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆపై దుర్గమ్మ ప్రసాదంతోపాటు అమ్మవారి చిత్రపటాన్ని సీఎం విజయ్‌కు ఆలయ అధికారులు అందజేశారు.కాసేపటి క్రితమే చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న విజయ్‌కు ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి నారాయణ స్వాగతం పలికారు. సీఎం విజయ్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రావడంతో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో సందడి నెలకొంది. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి దుర్గమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. సీఎం విజయ్ వెంటనే మంత్రి నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు ఇంద్రకీలాద్రిలో అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు విజయ్‌కు ఆలయ మర్యాదలతో దేవాదాయ శాఖ అధికారులు, దుర్గగుడి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దుర్గమ్మ సన్నిధిలో విజయ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు స్వీకరించాక ఆయన ఆంధ్రప్రదేశ్‌కు రావడం ఇదే మొదటిసారి.కాగా, విజయ్ చెన్నై నుంచి విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకి చేరుకున్నారు. అక్కడి నుంచి విజయ్ నేరుగా ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. విజయ్ పున్నమి ఘాట్‌లో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0లోనూ పాల్గొననున్నారు. మంగళవారం రాత్రి 9 గంటలకు ఆయన చెన్నై వెళ్లారు.

డెవలప్‌మెంట్ అథారిటీ, టీటీడీ పరిధిలో రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యాలను కల్పించేందుకు రూ.2,750 కోట్లతో సమీకృత టౌన్‌షిప్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సురక్షితమైన, ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా తిరుపతిలోని అలిపిరి సమీపంలో ఎస్వీ జూపార్కు రహదారి వద్ద సమీకృత యాత్రికుల టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం రూ.2,750 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో వసతి, అన్నప్రసాదం, విశ్రాంతి, రవాణా, పార్కింగ్, వైద్య సేవలు, డిజిటల్ సమాచార కేంద్రాలు సహా భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఒకేచోట అందుబాటులోకి తీసుకురాను న్నారు. భక్తుల వసతి కోసం రూ.1,332 కోట్లతో నాలుగు బ్లాకుల్లో పది అంతస్తుల చొప్పున మొత్తం 2,700 గదులను నిర్మించనున్నారు. వీటి ద్వారా రోజుకు సుమారు 15 వేల మంది భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉంది. తిరుమల కొండపై వసతులపై ఒత్తిడిని తగ్గించడంతోపాటు, తిరుపతిలోనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. అన్నదానం అత్యంత పవిత్రమైన సేవ అని పేర్కొన్న ముఖ్యమంత్రి... ఆకలితో వచ్చిన భక్తులకు అన్నప్రసాదం, అలసిపోయిన వారికి వసతి కల్పించడం ద్వారా దేవదేవుడికి సేవ చేసినట్లేనని అన్నారు. ఇందులో భాగంగా రూ.160 కోట్లతో నిర్మించనున్న అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భక్తులకు ఆహారాన్ని అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపే బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయాన్ని నిర్మిస్తున్నారు. రూ.90 కోట్లతో 30 బస్ బేలతో కూడిన సమీకృత రవాణా టెర్మినల్‌ను ఏర్పాటు చేస్తున్నారు.తిరుపతి నగరంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.242 కోట్ల అంచనా వ్యయంతో తొమ్మిది మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. మొత్తం 20 కిలోమీటర్ల మేర చేపట్టే ఈ పనుల్లో తుడా రూ.127 కోట్లతో 16.50 కిలోమీటర్లు, టీటీడీ రూ.115 కోట్లతో 3.60 కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేయనున్నాయి. ఈ రహదారులు జాతీయ రహదారులు 140, 71 మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడంతోపాటు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నాయి.

# వైఎస్ జగన్‌తో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ల భేటీ

మేయర్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులపై వైఎస్సార్‌సీపీ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే నెల్లూరు మేయర్ అభ్యర్థిగా ఆనం విజయ్‌కుమార్ రెడ్డి ఖరారయ్యారు. మిగతా అభ్యర్థులపై వైఎస్ జగన్ చర్చిస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థులంతా ఖరారయ్యే ఛాన్స్ ఉంది.కాగా, తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నిన్న (సోమవారం) పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్లతో సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలే అజెండాగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సజ్జల రామకృష్ణారెడ్డి విచ్చేసి దిశానిర్దేశం చేశారు. పార్టీకి ప్రతి అనుబంధ విభాగం కీలకమన్నారు. అన్ని విభాగాలు సమర్థంగా పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు.వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిశారు. తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసంలో కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిసి ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం అందించారు. ఈ నెల 24 నుండి జరగనున్న ఉర్సు ఉత్సవాలకు రావాల్సిందింగా వైఎస్ జగన్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో దర్గా పీఠాధిపతి ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా హుస్సేనీ, చీఫ్ ముజావర్ అమీరుద్దీన్, ఇతర ప్రతినిధులు ఉన్నారు. దీనిలో భాగంగా వారికి ఉర్సు ఉత్సవాలను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని వైఎస్ జగన్ సూచించారు. 'మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పవిత్ర స్థలం కడప అమీన్ పీర్ దర్గా. అన్ని వర్గాల ప్రజలు భక్తిశ్రద్ధలతో దర్గాను దర్శించుకుంటారు. హిందూ--ముస్లిం ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావమే మన సమాజ బలం. మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా ఉర్సు ఉత్సవాలు నిలవాలి. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనాలి. సామరస్య సందేశాన్ని చాటాలి' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం పని చేస్తోంద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. పరిశ్రమలకు రాష్ట్రంలో అపార అవకాశాలున్నాయి. వాటిని అందిపుచ్చుకొని, ఆంధ్రప్రదేశ్ పురోగతిలో పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాకినాడ జేఎన్టీయూలో సోమవారం జరిగిన సీఐఐ ప్రాంతీయ సదస్సుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "విశ్రాంత ఉద్యోగుల ప్యారడైజ్ నగరంగా భావించే కాకినాడలో తొలిసారి సీఐఐ ప్రాంతీయ సదస్సు జరగడం ఆనందంగా ఉంది. విశాఖపట్నం తర్వాత రాష్ట్రంలో రెండో ప్రాంతీయ సదస్సుకు కాకినాడ వేదిక కావడం గొప్ప మైలురాయి. కాకినాడ పారిశ్రామిక ప్రగతి చరిత్రలో రూ.6,347 కోట్ల పెట్టుబడులు రావడం కొత్త అవకాశాలకు పునాది వేస్తుంది. ఈ ప్రాంతం మరింత పురోగతి చెందడానికి ఇది ఇంధనంగా పని చేస్తుంది. 16 ఎంఓయూల ద్వారా రూ.4,652 కోట్లు పెట్టుబడులు, రూ.2,090 కోట్లతో పూర్తయిన 4 ప్రత్యేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరగడం శుభసూచకం. ఈ ప్రాజెక్టుల ద్వారా కాకినాడ, చుట్టుపక్కల ప్రాంతాల్లో 18 వేల మందికి ఉపాధి లభించనుంది. ఇది యువతకు ఉపాధి భరోసాను ఇవ్వడంతోపాటు ఎన్నో కుటుంబాలకు ఓ ఆసరాను చూపించే గొప్ప కార్యక్రమంగా నిలిచిపోతుంది.

# ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం

పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడారు. రూ.8.91 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారితో పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో ఈ బైపాస్ రోడ్డు అభివృద్ధి చెందిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. ముంబై జాతీయ రహదారి నుంచి ఆత్మకూరు పట్టణానికి బైపాస్ రోడ్డును అనుసంధానం చేస్తున్నామని వివరించారు. రెండున్నర కిలోమీటర్ల మేర బైపాస్ రహదారిని నిర్మిస్తున్నామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.నెల్లూరు నగరాన్ని అత్యంత సుందరంగా మార్చాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యానించారు. మినీబైపాస్ రోడ్డులో ఐకానిక్ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడారు. నుడా ఆధ్వర్యంలో 105 అడుగుల ఎత్తుండే అతిపొడవైన స్థంభంపై జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడమే తమ లక్ష్యమని కోటంరెడ్డి చెప్పారు. స్వాతంత్ర సమరయోధులు, దండి పోరాట యాత్రల చిత్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నెల్లూరుకు మహానగరాల నుంచి యాత్రికులు వచ్చేంతగా సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. 'ఐ లవ్ నెల్లూరు'.. అనే నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారుగ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ, ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నాలుగు లేన్స్ రహదారిని అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మొత్తం 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆత్మకూరు రహదారిని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన చీఎ-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు సాకారం కావడం ఎంతో సంతోషకరం. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చే లక్ష్యంతో మొత్తం రూ. 8.91 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టాం. గౌరవ దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ పనుల్లో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 6.31 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారిని విస్తరించాం. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల ద్వారా రూ.2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టనున్నాం. ఆత్మకూరు పట్టణ ప్రజలు నిత్యం జాతీయ రహదారి ఎన్‌హెచ్-67కు చేరుకునేందుకు ఈ మార్గంపైనే ఆధారపడేవారు. ఇరుకైన రహదారి, గుంతల కారణంగా స్థానికులు, విద్యార్థులు, రైతులు రాకపోకల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టడంతో జాతీయ రహదారిని తలపించేలా నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ రహదారిని అభివృద్ధి చేశాం.

# ఏజెన్సీ కానిస్టేబుల్ పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. 1988లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 109, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2018లో ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. 2026లో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేసిన నియామక నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేయలేదని కవిత ఆరోపించారు. దీంతో ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇచ్చిన 2015, 2018, 2022 కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్లలో ఆదివాసీ, గిరిజనులకు ఏజెన్సీ ప్రాంతాల్లో 75 శాతం రిజర్వేషన్లు అమలు చేసి 2026 నోటిఫికేషన్ లో ఇవ్వకపోవడం ఎస్టీల హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. తాజా పరిస్థితి వల్ల ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన ఆదివాసీ, గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోబోయే అవకాశం ఉందన్నారు.హోం శాఖ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఆదివాసీ, గిరిజన యువతకు సంపూర్ణ న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు. 2026 కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో అవసరమైన మార్పులు మరియు సవరణలు చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో 75 శాతం ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేయాలని ఆమె ఎక్స్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఇల్లందు పట్టణంలో ఈ ఏడాది దసరా వేడుకలను ఫారెస్ట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, కమిషనర్ సందీప్ తెలిపారు. మంగళవారం ఫారెస్ట్ గ్రౌండ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఇదే మైదానంలో దసరా ఉత్సవాలు నిర్వహించేవారని, అనంతరం జేకే కాలనీలోని సింగరేణి గ్రౌండ్‌కు మార్చినట్లు గుర్తుచేశారు. పట్టణ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తిరిగి ఫారెస్ట్ గ్రౌండ్‌లో నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు.మైసూర్ దసరా ఉత్సవాలను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఒకే రోజు నిర్వహించే వేడుకల్లో సంప్రదాయబద్ధంగా జమ్మి పూజ, రావణ దహనంతో పాటు జబర్దస్త్ కళాకారుల వినోద కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొనేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి టికెట్ల సర్దుబాటు చేసుకోవాలి...

### – శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



పోలవరం, అక్టోబర్ 14 (భారత్ రిపోర్టర్): పోలవరం తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకట రమణ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో ఏపీ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని, టికెట్ల సర్దుబాటులో పరస్పర అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలని సూచించారు. కూటమి ఐక్యతను కాపాడుకుంటూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని, ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. నాయకుల మధ్య సమన్వయం, కార్యకర్తల ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని జగదీశ్వరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

### – సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

### జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం



సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత్ రిపోర్టర్) 2026 అక్టోబర్ 14 బుధవారం విధి నిర్వహణలో నిరంతరం శ్రమించే పాత్రికేయులు తమ ఆరోగ్య పరిరక్షణకు తగిన ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సన్‌రైజ్ ఆసుపత్రి సహకారంతో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో బుధవారం సన్‌రైజ్ ఆసుపత్రి లో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల సేవలు అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిడి సమయాభావం కారణంగా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. జర్నలిస్టులు,తమతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు ఉచిత వైద్య సంప్రదింపులు అందించడంతోపాటు అవసరమైన వారికి ఈసీజీ 2డీ ఎకో రక్త పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండె ఊపిరితిత్తులు ఎముకలు కీళ్లు మధుమేహం నాడీ సంబంధిత సమస్యలతోపాటు మహిళల ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైజల్ అలీ జిల్లా అధ్యక్షుడు బండారి యాదగిరి టీఎస్జీవో జిల్లా అధ్యక్షుడు జావేద్ అలీ సన్‌రైజ్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ స్వామి గౌడ్ రథసారథి తెలుగు దినపత్రిక సంపాదకుడు సంతోష్ గౌడ్ జర్నలిస్టు సంఘాల నాయకులు పాత్రికేయులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా లో ఒగ్గు కళాకారులు సంఘటితం కావాలి

### బండారి పాండు కురుమ యువత నాయకులు



సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి ( భారత్ రిపోర్టర్ ) 2026 సంగారెడ్డి జిల్లాలోని బీర్ల కళాకారులు ఒగ్గు కళాకారులు సంఘటితం కావాలని కురుమజాతి సాంప్రదాయం సంస్కృతిని కాపాడుతూ తరతరాల చరిత్రను ఈ తరానికి అందిస్తూ కలను కాపాడుతున్న బీర్ల కళాకారులు ఒగ్గు కళాకారులు సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉందని సంగారెడ్డి జిల్లా కురుమ యువత నాయకులు బండారి పాండు కురుమ అన్నారు. ప్రముఖ ఒగ్గు కళాకారుడు సోలక్పల్లి రాములు కురుమ అన్నగారి నాయకత్వంలో ఒగ్గు కళాకారులు బీర్ల కళాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లాలోని అన్ని మండలాలలో కురుమ యువత నాయకులు కురుమ పెద్దలు సహకరించాలని కురుమ సంఘాలను కోరారు. ఒగ్గు కళాకారులు కలనే నమ్ముకొని జీవనాధారం కొనసాగిస్తున్నారని వారు అన్నారు. రాత్రి వేళలో ప్రోగ్రాములు చేసుకొని వస్తున్న ఒగ్గు కళాకారులకు తగిన గుర్తింపు కార్డు లేక పోలీసుల నుండి ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్క ఒగ్గు కళాకారుడు గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన ఒగ్గు కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హనుమాన్ నగర్‌లో ఘనంగా అమ్మవారి ప్రత్యేక పూజలు

### – అన్నదాన కార్యక్రమం



కుత్బుల్లాపూర్,అక్టోబర్ 14:( భారత్ న్యూస్ ప్రతినిధి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్లో దేవీ నవరాత్రులను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో గణేష్ ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కిరణ్ , డేవిడ్ , హనుమాన్ నగర్‌కు చెందిన ఆశా కుమార్ గౌడ్, నరసింహారెడ్డి, పడాల గణేష్, అవినాష్ రెడ్డి, సిమ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.





# పీఏసీ కమిటీ సమావేశంలో 54 ఎజెండా అంశాలకు ఆమోదం

## రైతులకు ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత్ రిపోర్టర్) 2026 అక్టోబర్ 14 బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ భవనం లో కలెక్టర్ మాట్లాడుతూ పి ఐ సి కమిటీ సమావేశంలో 54 ఏజెండా అంశాలకు ఆమోదం అలాగే రైతులకు ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి రుణాల మంజూరు వసూళ్లు డిపాజిట్ల ప్రత్యేక దృష్టి సారించాలి. బ్యాంకు కార్యాకాలాపాల్లో పారదర్శకత జవాబుదారీతనం పాటించాలి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. అదేవిధంగా జిల్లాలో సహకార బ్యాంకుల ద్వారా రైతులకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన రుణాలను సకాలంలో





మంజూరు చేయడంతో పాటు రుణాల వసూళ్లు డిపాజిట్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బుధవారం సంగారెడ్డిలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బ్యాంకు పర్సన్ ఇన్ చార్జి కమిటీ చైర్మన్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన పీఏసీ సమావేశం, జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ డిలీమార్క్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పర్సన్ ఇన్ చార్జి కమిటీ సమావేశంలో 54 ఎజెండా అంశాలకు కమిటీ ఆమోదం తెలిపింది. అనంతరం నిర్వహించిన జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ సమావేశంలో బ్యాంకు కార్యకలాపాలు రైతులకు అందిస్తున్న సేవలు, రుణాల మంజూరు రుణాల వసూళ్లు డిపాజిట్ల సేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం పంట రుణాలు ఇతర రుణ సదుపాయాలను సకాలంలో అందించాలని తెలిపారు. మంజూరు చేసిన రుణాల వసూళ్లను వేగవంతం చేసి నిరర్థక ఆస్తులు ఎన్‌పీఏలు పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకులో డిపాజిట్లను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని రైతులు ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలను సులభతరంగా పారదర్శకంగా అందించాలని సూచించారు. బ్యాంకు ఆర్థిక పరిస్థితి వ్యాపార లావాదేవీలు నిర్దేశిత లక్ష్యాల సాధనలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు బ్యాంకు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. బ్యాంకు అభివృద్ధితో పాటు రైతుల ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా రికవరీ శాతం తక్కువగా ఉన్న రామాయంపేట సంగారెడ్డి లోకల్ బ్రాంచ్ ఝరాసంగం శంకరంపేట-ఆర్ సిద్దిపేట-2 శాఖల అధికారులకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీసీబీ బ్యాంకు సీఈఓ ఎం. సురేష్, నాబార్డ్ డీడీఎం ఎం.వి. కృష్ణ తేజ జనరల్ మేనేజర్లు కె. జనార్ధన్ జి. శ్రీనివాస్ డీజీఎంలు ,కె. చంద్రశేఖర్ రెడ్డి,ఎం. రమేష్ ఏజీఎంలు ,జి. యాదగిరి జి. శ్రీనివాస్ కె. వెంకటేశం,ఎల్. సంగమేశ్వర్, ఎ. కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

### అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నాం...

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



దేవరకద్ర అక్టోబర్ 14 భారత్ రిపోర్టర్ : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను అందజేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మున్సిపాలిటీ కి చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ చేయడంతోపాటు రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గత బిఆర్ఎస్? ప్రభుత్వం చేసిన అప్పులకు, నెలకు 6500 కోట్ల రూపాయల మిత్తిలు కట్టుకుంటూ? కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా



నెరవేరుస్తుందన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 2 లక్షల పంట రుణమాఫీ, 500లకే గ్యాస్? సిలిండర్?, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల తో పాటు రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. ముఖ్యంగా దేవరకద్ర పట్టణంలో అండర్ పాస్ నిర్మించాల్సిన అవసరం ఉన్న అనాలోచితంగా, కమిషన్ల కక్కుర్తికి దేవరకద్ర పట్టణంలో రైల్వే బ్రిడ్జి నిర్మించి దేవరకద్ర పట్టణాన్ని రెండుగా చీల్చి దేవరకద్రను అధోగతి పాలు చేశారని గత ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు. పదేళ్లుగా బిఆర్ఎస్ అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ను ఏర్పాటు చేయలేదని, హాస్పిటల్ ను నిర్మించలేదని, కోర్ట్ ను ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, కోర్టును ఏర్పాటు చేశామని, 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికంగా వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ను దేవరకద్ర కు తీసుకువచ్చామని, దీనికి సంబంధించిన భూసేకరణ పూర్తయిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికి 13 వేల కోట్ల రూపాయలు వెచ్చించి రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పేర్కొన్నారు, అక్కడక్కడ ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సైతం పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారని గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందన్నారు, అప్పుడు కానీ, ఇప్పుడు కానీ



పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నట్టు తెలిపారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 1000 రోజుల్లో కాంగ్రెస్ పాలనలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా మొదట 3500 ఇండ్లు ఇచ్చామని అన్నారు. ఇప్పుడు గుడిసెలు ఉన్న వారిని గుర్తించి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, వచ్చే సంవత్సరం మార్చ్ లో మూడో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తుందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు విభిన్న పథకాలకు శ్రీకారం చుట్టి ముందుకెళ్తుంటే, మతిభ్రమించి అధికార దాహంతో కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడు తున్నారని కేటీఆర్ తీరుపై మండిపడ్డారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో బిఆర్ఎస్ నాయకులు దోచుకోవడం, దాచుకోవడం తప్పా చేసిందేమీ లేదని, హైదరాబాద్ లో 3 ఫైవ్ స్టార్



హోటల్స్ కేటీఆర్ కు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు రేపు వస్తాం, ఎల్లుండి వస్తామని కలలు కంటున్నారని, భవిష్యత్ లేని పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, 20 ఏళ్లయిన బిఆర్ఎస్ వచ్చేది లేదని అన్నారు, ఈ విషయాన్ని కేసీఆర్ కుమార్తె కవిత నే చెప్పిందని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమం, మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండి, మరోసారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజానీకాన్ని ఎమ్మెల్యే కోరారు. చివరగా రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమయంతి , వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ మమ్మద్ హర్షద్, ఏవో రాజేందర్ అగర్వాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంజలిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరవింద్ రెడ్డి, శివకుమార్, వెంకటేష్, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలసదన్‌లో న్యాయ అవగాహన కార్యక్రమం



సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత్ రిపోర్టర్) 2026 అక్టోబర్ 14 బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు సంగారెడ్డిలోని బాలసదన్‌లో బాలికల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య వారు ముఖ్య అతిథిగా హాజరై బాలికలకు వివిధ చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బి. సౌజన్య వారు మాట్లాడుతూ సమాజంలో బాలికలకు సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలికలు విద్య, ఆరోగ్యం భద్రత మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. బాలికల హక్కుల పరిరక్షణ వారి అభివృద్ధి అదేవిధంగా సంక్షేమం కోసం ప్రభుత్వం న్యాయ వ్యవస్థ అదేవిధంగా సంబంధిత శాఖలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బాలికలకు బాలల హక్కులు, విద్యా హక్కు బాల్యవివాహాల నిషేధం బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం పి.ఓ.సి.ఎస్.ఓ. యాక్ట్ బాల




కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలల అక్రమ రవాణా నివారణ అదేవిధంగా బాలల రక్షణకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. బాలికలపై ఎలాంటి వేధింపులు వివక్ష లేదా అన్యాయం జరిగినా మౌనంగా ఉండకుండా నమ్మకమైన పెద్దలు సంబంధిత అధికారులు లేదా చట్టపరమైన సహాయ సంస్థలను సంప్రదించాలని సూచించారు. బాలికలు తమ వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని మంచి స్పర్శ చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించాలని అసౌకర్యం కలిగించే పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే బాధ్యతగల వ్యక్తులకు తెలియజేయాలని వివరించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం సైబర్ వేధింపులకు గురికావడం వంటి ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాలికల సంక్షేమం రక్షణ మరియు పునరావాసానికి సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరిస్తూ బాలికలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసే వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. బాలల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారి గౌరవాన్ని కాపాడుతూ వారికి సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని న్యాయ సహాయం పొందడానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకూడదని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి న్యాయ సలహా సహాయం పొందవచ్చని తెలిపారు. బాలల సమస్యల పరిష్కారంలో సంబంధిత బాలల సంక్షేమ కమిటీలు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అదేవిధంగా ఇతర సంబంధిత సంస్థల సేవలు కూడా కీలకమని వివరించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ బాలికల విద్య ఆరోగ్యం భద్రత సమానత్వం అదేవిధంగా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. బాలికలు తమలోని ప్రతిభను గుర్తించి లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుతూ సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం తమ హక్కులను తెలుసుకునేలా చేయడం అన్యాయం జరిగినప్పుడు సహాయం పొందే మార్గాలను వివరించడం అదేవిధంగా భద్రతపై చైతన్యం కల్పించడం ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి బాలికల హక్కుల పరిరక్షణ బాలల సంక్షేమం అదేవిధంగా సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయ సేవలు అందించడంలో భాగంగా ఇటువంటి న్యాయ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ తెలుగు దినపత్రిక
BHARAT REPORTER రిపోర్టర్



## ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు ఏయూ లోని స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.



విశాఖపట్నం, అక్టోబర్ 14: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా స్ట్రాంగ్ రూమ్లు, కౌంటింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 30న జరగనున్న జీవీఎంసీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఏయూ సౌత్, నార్త్ క్యాంపస్‌లలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులతో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లు, కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు రౌండ్ల వివరాలు, రిసెప్షన్ కేంద్రాలు, కంట్రోల్ రూముల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. లెక్కింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సౌత్ క్యాంపస్‌లో మూడు కౌంటింగ్ కేంద్రాలు, నార్త్ క్యాంపస్‌లో ఏడు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఆయా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వసతులు, స్థల సౌకర్యాలు, సిబ్బంది విధుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు, రౌండ్ల వారీగా లెక్కింపు నిర్వహణ, రికార్డుల నిర్వహణపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో జీవీఎంసీ రిటర్నింగ్ అధికారి దయానిధి, ఏఆర్వో అనిత, విశాఖపట్టణం ఆర్డీవో దిలీప్ చక్రవర్తి, జీవీఎంసీ అదనపు కమిషనర్లు రమణ మూర్తి, రమేశ్, వర్మ, సత్యవేణి, నల్లనయ్య, ఎస్.ఈ. సత్యనారాయణ రాజు, ఈఈ, డీఈలు, సీసీపీ, సీపీలు, పలువురు జోనల్ కమిషనర్లు, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత్ రిపోర్టర్) 2026 అక్టోబర్ 14 బుధవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆయన అన్నారు. అదేవిధంగా ప్రపంచంలో పూలతో జరుపుకునే అరుదైన పండుగ బతుకమ్మ అని తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు సాంస్కృతిక వైభవానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టరేట్



రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీత పాల్గొని బతుకమ్మ పూజాకార్యక్రమాలు నిర్వహించి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. బతుకమ్మను తెలంగాణ ఇంటి మహాలక్ష్మిగా భావిస్తారని పేర్కొన్నారు. పండుగ విశిష్టతను చాటిచెప్పేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని అన్నారు. కలెక్టరేట్‌లో ప్రాంగణంలో నేటినుండి అక్టోబర్ 17 వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి బతుకమ్మ సంబురాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు యువత మహిళా ఉద్యోగులు మహిళలు కలెక్టరేట్ చుట్టుపక్కల గల కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . శాఖల వారీగా బతుకమ్మ సంబురాల నిర్వహణకు రోజువారీ షెడ్యూల్‌ను రూపొందించడం జరిగింది. వివిధశాఖల తో బతుకమ్మ సంబురాలు ఈ నెల 17 వరకు కలెక్టరేట్ ప్రాంగణంలో పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు మహిళలా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

## విశాఖ సీఫుడ్ ప్రత్యేకతను ప్రపంచానికి చాటేలా స్టార్ చెఫ్ ఛాలెంజ్-2026

### పోస్టర్ను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి.



విశాఖపట్నం, అక్టోబర్ 14 (భారత్ రిపోర్టర్) జిల్లా ఇంచార్జ్.: విశాఖపట్నం తీర ప్రాంత ఆహార సంస్కృతి, స్థానిక సముద్ర ఆహార వంటకాలు, సంప్రదాయ రుచులను ప్రోత్సహిస్తూ నగరాన్ని ప్రామాణిక సీఫుడ్ అనుభవాలకు ప్రత్యేక గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహించనున్న ఫ్లేవర్స్ ఆఫ్ వైజాగ్- స్టార్ చెఫ్ ఛాలెంజ్-2026 కార్యక్రమ రెండో ఎడిషన్ పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి బుధవారం తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సాగర్ నగర్‌లోని సన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ మేనేజ్‌మెంట్ బీచ్ క్యాంపస్‌లో ఈ 16వ తేదీ ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమం జరగనుంది. ఇదిలా ఉండగా పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా టూరిజం అధికారిణి జె. మాధవి, డివిజనల్ మేనేజర్ జగదీష్, హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధి పవన్ కార్తీక్ ఇతర అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి అత్యంత దారుణం పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

### ఏపీ డబ్ల్యూ జేఎఫ్, ఏపీ బ్రాడ్ కాస్ట్ సభ్యులు.




విశాఖ పట్నం. అక్టోబర్ -14 (భారత్ రిపోర్టర్) జిల్లా ఇంచార్జ్.: దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమాలను కవర్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టులపై పోలీసుల తో పాటు పలువురు అనధికార వ్యక్తులు చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్.. ఏపీ బ్రాడ్‌కాస్ట్. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ జర్నలిస్టుల సంఘాల అసోసియేషన్లు ప్రకటించాయి. ఢిల్లీలో జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం మేరకు బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 10, 11 తేదీల్లో ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమాల సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పలువురు జర్నలిస్టులపై పోలీసులు దాడులకు పాల్పడటాన్ని దారుణంగా అభివర్ణించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలను కవర్ చేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం, కెమెరాలు, మైకులు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం, వార్తా సేకరణకు ఆటంకం కలిగించడం పత్రికా స్వేచ్ఛపై దాడే నని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ లు మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించాలని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.రాజకీయాలతో సంబంధం లేకుండా విధుల నిర్వహణలో ఉన్న జర్నలిస్టులు రాత్రి పగలు తేడా లేకుండా సమాజ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారు అన్నారు.. అటువంటి వారి సేవలను గుర్తించాల్సింది పోయి దాడులకు పాల్పడటం అత్యంత దారుణం అన్నారు. దేశ రాజధానిలో ఇటువంటి దాడులు జరగడం వల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు. ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి నాయుడు. మధు. రాజేష్ రెడ్డి ఆదారి కొండలరావు. అప్పలనాయుడు. బ్రాడ్ కాస్ట్ కార్యదర్శి కింతాడ మదన్. మల్ల దేవ త్రినాథ్. శేషు. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ కార్యదర్శి కే శ్రీనివాస్. బొబ్బర ప్రసాద్. సభ్యులు పాల్గొని జర్నలిస్టులపై దాడులను నిరసిస్తూ నినాదాలు చేశారు.

## మునిపల్లి మండలంలో ని బుదేరా చౌరస్తా ఎన్ గార్డెన్ కన్వెన్షన్ హాల్లో ఆర్.ఎం.పి డాక్టర్ల నూతన కమిటీ ఎన్నిక వైద్యుల నూతన కార్యవర్గ కమిటీ సమావేశం ఎన్నుకోవడం జరిగింది





సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత్ రిపోర్టర్) 2026 అక్టోబర్ 14 బుధవారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండల్ బుదేరా చౌరస్తా లో ఎన్ గార్డెన్ కన్వెన్షన్ హాల్లో ఆర్. ఎం.పి. డాక్టర్ల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ఆర్.ఎమ్.పి. (పి.ఎమ్.పి.) సిపి వెల్పర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్: 382/2003 మునిపల్లి మండల అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ సుల్తాన్. అదేవిధంగా వైద్యుల నూతన కార్యవర్గ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ ఎన్నిక అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మునిపల్లి మండల్ అధ్యక్షుడు మహమ్మద్ సుల్తాన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియామకయ్యారు. సంగారెడ్డి జిల్లా ఆర్.ఎమ్.పి. పి.ఎమ్.పి. సిపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు: డాక్టర్ మహమ్మద్ గఫర్, కోశాధికారి విట్టల్ రావు, ఆర్గనేజర్ పాపరాజ్, ఆర్గనైజర్ రాజు గౌడ్, సమక్షంలో మునిపల్లి మండల ఆర్.ఎమ్.పి పి.ఎం.పి సిపి అధ్యక్షులు సంగమేశ్వర్ పటేల్, మునిపల్లి మండల అధ్యక్షులు డాక్టర్ మొహమ్మద్ సుల్తాన్, అధ్యక్షులు నర్సింలు, జనరల్ సెక్రెటరీ షఫీకాల్మ్, జెంట్ సెక్రెటరీ బిక్షపతి, గౌస్ చాంద్ పాషా, ఆర్గనైజర్ సెక్రెటరీ ఎమ్. నర్సింలు, అఫ్రోస్ కోశాధికారి, సోమశేఖర్, భారత్ గౌడ్ , ఈసి నెంబర్ కజార్ రుక్సానా, అదేవిధంగా వివిధ శాఖల్లో పదవులు తీసుకొని ఈ యొక్క ఆర్.ఎమ్.పీ. నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని. ఆర్.ఎమ్.పి. డాక్టర్ల అధ్యక్షుడు మహమ్మద్ సుల్తాన్ యొక్క కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి' పేదల ఆరోగ్య రక్షణా కవచం

### కూటమి పాలనలో ప్రజారోగ్య వ్యవస్థ మెరుగుపడింది.

### మారుమూల ప్రాంతాలు, గిరిజన గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు

### 94 మందికి రూ.39.63లక్షల సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట,అక్టోబర్ 14.(భారత్ న్యూస్),జిల్లా ప్రతినిధి: మెరుగైన వైద్యసేవలు, నాణ్యమైన శస్త్రచికిత్సలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడంలో కూటమి ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని, తమ ఆరోగ్య రక్షణ కోసం పేద, మధ్య తరగతి వర్గాలు అప్పులు పాలు కాకుండా అండగా నిలుస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిజంగా పేద ప్రజల ఆరోగ్యాన్ని ఒక రక్షణ కవచంలా కాపాడుతోందన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఆర్.ఎం.ఎఫ్) నగదు చెక్కుల్ని పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో టీడీపీ నేతలతో కలిసి మొత్తం 94 మందికి రూ.39,63,411లు విలువైన ఆర్థిక సాయాన్ని ప్రత్తిపాటి స్వయంగా అందచేశారు. అనంతరం ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ప్రజారోగ్య వ్యవస్థ మెరుగుపడిందని, మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్యసేవలు ప్రజలకు అందుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా వైద్య సామగ్రిని పంపిణీ చేస్తున్నారని, అటవీప్రాంతాల్లోని గ్రామాలకు కూడా మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యం ఏర్పాటుచేసి, సకాలంలో వారికి అన్నిరకాల సేవల్ని ప్రభుత్వం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వఖ ఆసుపత్రుల్లో ప్రజలకు మేలైన వైద్యసేవలు అందుతున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో వారికి ఎదురయ్యే ప్రాణాంతక, దీర్ఘకాలిక వ్యాధులకు మరింత మెరుగైన వైద్యచికిత్సలు అవసరమవుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ఆర్థిక సమస్యలతో బాధపడే పేద, మధ్య తరగతి ప్రజలు, అనారోగ్య సమస్యలతో ప్రాణాల మీదకు తెచ్చుకోకూడదన్న గొప్ప లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎంసహాయ నిధి సాయాన్ని అందిస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. త్వరలో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నసంజీవని ప్రాజెక్ట్ ద్వారా ఏపీ ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు, వివిధ రకాల వైద్యపరీక్షలు నేరుగా ప్రజల ముంగిటకే రాబోతున్నాయని ప్రత్తిపాటి తెలియ చేశారు.

## బుసరాజపల్లి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...



పోలవరం, అక్టోబర్ 14 (భారత్ రిపోర్టర్) : పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు చేతుల మీదుగా బుట్టాయగూడెం మండలం, బుసరాజపల్లిలోని నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ సహాయాన్ని అందించిందని, బాధితులు ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ 34 మంది లబ్ధిదారులకు 12,43,000/- రూపాయల చెక్కులను పంపిణీ చేయుటకు జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, పారేపల్లి రామారావు,జిల్లా రైతు సంఘం కార్యదర్శి గద్దె అబ్బులు,యూనిట్ ఇంచార్జ్ ఆలపాటి పణికిశోర్, ఐటీడీపి నియోజకవర్గం అధ్యక్షులు పఠాన్ రసూల్ ఖాన్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం పోలీసుల దాడి - 35 లీటర్ల నాటు సారా స్వాధీనం...

### - ఎస్సై పి. అప్పారావు



పోలవరం, అక్టోబర్ 14 (భారత్ రిపోర్టర్): జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, పోలవరం డీఎస్పీ యు. రవిచంద్ర సూచనలతో, పోలవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. కృష్ణకుమార్ ఆధ్వర్యంలో పోలవరం ఎస్సై మరియు సిబ్బంది బుధ వారం నాటు సారా అక్రమ తయారీ, నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దాడులు నిర్వహించారు.ఈ క్రమంలో పోలవరం మండలం, జిల్లెళ్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పాత కుంకల గ్రామంలో, కలుం విష్ణు తేజ ఇంటి వెనుక ఉన్న కోళ్ల షెడ్ వద్ద నాటు సారా విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారం పోలీసులకు అందింది.సమాచారం మేరకు ఎస్సై సిబ్బంది మరియు మధ్యవర్తులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకోగా, పోలీసులను గమనించిన ఒక వ్యక్తి తెల్లటి ప్లాస్టిక్ సంచిని అక్కడే వదిలి వెనుక వైపు ఉన్న ఆయిల్ పామ్ తోటలోకి పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని కలుం విష్ణు తేజ, తండ్రి పెంటయ్య (లేట్), వయస్సు 28 సంవత్సరాలు (ఎ-1)లిగా గుర్తించారు. అతని వద్ద నుంచి సుమారు 35 లీటర్ల అక్రమంగా తయారు చేసిన నాటు సారాను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. రసాయన పరీక్షల నిమిత్తం సుమారు 300 మి.లీ. నాటు సారా నమూనాను ప్రత్యేకంగా సేకరించారు.ప్రాథమిక విచారణలో ఎ-1 నాటు సారాను ఉదతపల్లి గ్రామానికి చెందిన మడకం ప్రకాష్ (ఎ-2) వద్ద కొనుగోలు చేసినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఎ-2 ప్రస్తుతం పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ ఘటనపై చట్టప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.పోలవరం ఎస్సై పి అప్పారావు మాట్లాడుతూ... నాటు సారా తయారీ, అక్రమ నిల్వ మరియు విక్రయాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపుతామని, గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు నిరంతర దాడులు నిర్వహిస్తామని తెలిపారు. నాటు సారాకు అలవాటు పడి ప్రజల ఆరోగ్యం, కుటుంబాలపై ప్రతికూల ప్రభావం చూపించే వారిపై మరియు అలవాటుగా నేరాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు తమ పరిసరాల్లో నాటు సారా తయారీ, నిల్వ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

## గ్రామీణ వైద్యులకు పారామెడికల్ కోర్సు పేరుతో నగదు వసూలు చేస్తే నమ్మొద్దు

రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయలేదు.

ప్రభుత్వం ఈ కోర్సు పై పునరాలోచన చేయాలి.

ఏపీ ప్రైవేట్ హాస్పిటల్స్ కాంపౌండర్,

నర్సుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు.



చిలకలూరిపేట,అక్టోబర్ 14.భారత్ న్యూస్),జిల్లా ప్రతినిధి: వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పట్టణ,గ్రామీణ వైద్యులకు పారామెడికల్ కోర్స్ ఏర్పాటుచేసి సర్టిఫికెట్స్ ఇచ్చి ప్రభుత్వపరమైన ఉద్యోగాలకు, ప్రథమ చికిత్స చేయటానికి అవకాశం కల్పించేలా వైయస్ రాజశేఖర్ రెడ్డి పారామెడికల్ కోర్సును ప్రారంభించడం జరిగిందని ఏపీ ప్రైవేట్ హాస్పిటల్, కాంపౌండర్, నర్సులు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు అన్నారు . బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్నటువంటి తెలుగు జర్నలిస్టుల అసోసియేషన్ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. దురదృష్టవశాస్తూ కోర్సు మధ్యలోనే రాజశేఖర్ రెడ్డి మరణించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత సీఎంగా వచ్చినవారు ఈ విషయాన్ని పక్కన పెట్టడం వల్ల ఆ కోర్సు పూర్తి అవ్వలేద న్నారు. ఎన్నో యూనియన్ల జేఏసీగా ఏర్పడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఈ ప్రభుత్వ హయాంలోనైనా ఈ కోర్సు పూర్తి అవ్వాలని అందరు కోరుకుంటున్నారు. అయితే కొందరు యూనియన్ పేర్లు చెప్పి మేము కోర్సు పూర్తి చేపిస్తాం, సర్టిఫికెట్లు ఇస్తామని నగదు డిమాండ్ చేస్తున్నారు.మా దృష్టికి వచ్చింది మా ఎంక్వయిరీలో ప్రభుత్వం ఇంతవరకు ఎవరితోనూ కోర్సు ప్రారంభిస్తున్నాం నగదు జమ చేయాలని నేటికీ ఎక్కడ చెప్పలేదన్నారు.కాబట్టి ఎవరు నగదు కట్టి మోసపోవద్దని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం విఫలం: బి.శ్రీను నాయక్.



చిలకలూరిపేట,అక్టోబర్ 14.(భారత్ న్యూస్),జిల్లా ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారులకు అక్టోబర్ నెలలో తీపి కబురు అందిస్తామని చెప్పి నేటికీ దాని ఉసే ఎత్తకుండా ఎన్నికలకు సిద్ధమైందని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. బుధవారం నివాస గృహంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలంతా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి సచివాలయాల్లో దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయించుకునేందుకు పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వైఫల్యం చాలా స్పష్టంగా కనబడుతుందన్నారు.కలెక్టర్ల సదస్సులో హౌస్ హోల్డ్ మాపింగ్ ను రద్దు చేయమని జిల్లా అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినప్పటికీ ఇంతవరకు దాని గురించి అధికారులు మాట్లాడకపోవడం చాలా ఆశ్చర్యకరమన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం చేస్తున్న విధానాల పైన పునరాలోచన చేయాల్సిన బాధ్యత ప్రజల పైన ఎంతైనా ఉందన్నారు.

# నార్పలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శంకుస్థాపన

### కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన

### 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యురాలు



నార్పల,అక్టోబర్ 14 (భారత్ రిపోర్టర్) ప్రతినిధి:- మండల కేంద్రమైన నార్పలలో బుధవారం నిర్వహించిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా శింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ముఖ్యఅతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్పల -- దుగుమర్రి రోడ్డులో రూ. 1.24 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ..గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధికి దూరమయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో నిధులు కేటాయించి పల్లెలను ప్రగతి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తలారి కుల్లాయప్ప, జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు,ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల సముదాయంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట,అక్టోబర్ 14.(భారత్ న్యూస్),జిల్లా ప్రతినిధి: పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో హిందూ ధర్మ పరిరక్షణ ఆధ్వర్యంలో శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు శ్రీ ప్రత్తిపాటి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 35 సెంట్ల స్థలంలో నిర్మించనున్న శ్రీరాముడి ఆలయానికి మాజీ మంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు గారి చేతుల మీదుగా హాజరై భూమిపూజ చేశారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు కందుల రమణ , గట్టినేని రమేష్, బీజేపీ పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పల్లపు శివయ్య, జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త పెంటల బాలాజీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మునిపల్లి మండల్ పిఎస్ కానిస్టేబుల్ ఎమ్. సంతోష్ ను ఆయన విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకు సేవకు గుర్తింపు తెచ్చి పెడతాయని




### సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ వారి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందజేశారు

సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత్ రిపోర్టర్) 2026 అక్టోబర్ 14 బుధవారం సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకాజ్ వారి చేతుల మీదుగా మునిపల్లి పీఎస్ కానిస్టేబుల్ ఎమ్. సంతోష్ కు ఆయన సేవలు గుర్తింపు తెచ్చిపెడతాయని ఎస్పీ అభినందించి ఆయనకు సర్టిఫికెట్ అందజేశారు. అదేవిధంగా ఉత్తమ సేవలకు గాను కానిస్టేబుల్ కు ఎస్పి ప్రశంసా పత్రం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచేందుకు అదేవిధంగా సర్టిఫికెట్ నిబంధనలతో ప్రక్రియను నిబద్ధతతో వేగంగా పూర్తి చేసేందుకు వ్యాను మునిపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఎమ్. సంతోష్ ఉద్యోగంలో చేసిన సేవలే సేవకు గుర్తింపు తెచ్చి పెడతాయని. జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ ఆయన చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఉత్తమ సేవలు అందించిన పోలీస్ అధికారులకు అప్రిసెషన్ చేసి రికార్డ్ అందజేసి ఆయనను సత్కరించారు. అదేవిధంగా ఈ సందర్భంగా రివార్డ్ పొందిన సంతోష్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగంలో చేసిన సేవలు గుర్తింపు తెచ్చిపెడతాయి అన్నారు. స్వయంకృషి నీతి నిబంధనలతో ప్రజా సమయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నీతి నిజాయితీగా మనం ఎంతో సేవలు చేయాల్సిన ఎంతగానో ఉందని కానిస్టేబుల్ ఏం సంతోష్ ఆయన కొనియాడారు. అదేవిధంగా అనంతరం మునిపల్లి పిఎస్ ఎస్ఐ అరవింద్ ఎమ్. సంతోష్ కానిస్టేబుల్ ని అభినందించారు ఇలాంటి సేవలకు గుర్తింపు మరి ఎన్నో తెచ్చి పెట్టాలని పోలీస్ డిపార్ట్మెంట్ కు ఎంతో సంతోషంగా మనం అడుగుజాడల్లో నడుచుకోవాలని ప్రజల పట్ల అప్రమత్తంగా నీతి నిజాయితీగా ఉండాలని నిజాయితీతో మన నిధులు నిర్వహిస్తూ ఉండాలని ఇలాంటి సేవలు గుర్తింపు మరెన్నో పై అధికారులతోటి పొందాలని ఎస్ఐ అరవింద్ కానిస్టేబుల్ సంతోష్ ని అభినందించారు.


SANGAREDDY DISTRICT
CERTIFICATE OF APPRECIATION
This Certificate is awarded to S/Sri. M. Santosh Rank & No. PC-3528 of Munipally PS, in recognition of his commendable service and displayed dedication, commitment and professionalism in the discharge of duties for the good work done in
The Sangareddy District Police recognizes and appreciates your good work, which has contributed significantly to the efficient functioning of the Department and to the public service.
Your sincere efforts are placed on record with appreciation, and it is hoped that you will continue to maintain the same spirit of excellence in future assignments.
Date: 14-10-2026
(Paritosh Pankaj, IPS)
Superintendent of Police, Sangareddy District

# రాయికోడ్ మొగుడంపల్లి నల్కల్ అదేవిధంగా నారాయణఖేడ్ మండలాల్లో ఆయిల్ పామ్ పంట కోతపై డ్రైరన్ కార్యక్రమం



సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత రిపోర్టర్) 2036 అక్టోబర్ 14 బుధవారం జిల్లా ఉద్యాన అదే విధంగా పట్టు పరిశ్రమ అధికారి పి. సోమేశ్వరరావు ఆధ్వర్యంలో రాయికోడ్ మొగుడంపల్లి నల్కల్ అదే విధంగా నారాయణఖేడ్ మండలాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల క్షేత్రాలను సందర్శించి ఆయిల్ పామ్ పంట కోతపై డ్రై రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల పొలాల్లో ఆయిల్ పామ్ ఫ్రూట్ బంచెస్ ఎఫ్.ఎఫ్.బి.యస్. కోత చేపట్టారు. పంట కోత హార్వెస్టింగ్ పద్ధతులు గెలల సేకరణ లోడింగ్ అదేవిధంగా రవాణా ప్రక్రియలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ గెలలను సరైన పద్ధతిలో కోయడం కోత అనంతరం వాటిని సకాలంలో పరిశ్రమకు రవాణా చేయడం ద్వారా నాణ్యతను కాపాడుకోవడంతో పాటు రైతులు మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ డ్రై రన్ కార్యక్రమంలో భాగంగా సుమారు 35 ఎకరాల్లో పంట కోత చేపట్టి, దాదాపు 10






టన్నుల ఆయిల్ పామ్ ఫ్రూట్ బంచులను సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అదేవిధంగా పట్టు పరిశ్రమ అధికారి శ్రీ పి. సోమేశ్వరరావు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ వేగుంట అసిస్టెంట్ మేనేజర్ శ్రీ ఈశ్వర్ రెడ్డి క్లస్టర్ లెవెల్ మేనేజర్ శ్రీ కొండల రావు అదే విధంగా ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయిల్ పామ్ రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో పంట కోత గెలల సేకరణ మరియు రవాణాపై అవగాహన కల్పించడం పంట కోతలో నష్టాలను తగ్గించడం సమర్ధవంతమైన హార్వెస్టింగ్ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# నడింపాలెంలో రూ.5.50 కోట్ల వ్యయంతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

### నడింపాలెంలో 100 పడకల యోగా, ప్రకృతి వైద్య ఆసుపత్రి వద్ద వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు



గుంటూరు జిల్లా, (ప్రత్తిపాడు) అక్టోబర్ 14.(భారత్ న్యూస్): ఈరోజు ఉదయం ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న కేంద్ర యోగా, ప్రకృతి వైద్య పరిశోధనా సంస్థ (సీ.సీ.ఆర్.వై.ఎన్) కు చెందిన 100 పడకల ఆసుపత్రి మౌలిక వసతుల కల్పనలో భాగంగా మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలనే ఉద్దేశంతో రూ.5.50 కోట్ల వ్యయంతో ఆర్.సీ.సీ. వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో, సీఎం చంద్రబాబు నాయకత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశీస్సులతో దేశంలోనే 4 వ ప్రాజెక్టుగా అందులో ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని నడింపాలెం గ్రామంలో ఆయుష్ ఆసుపత్రి ఏర్పాటు కావడం మనందరి అదృష్టమని, కేంద్ర యోగా, ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ 100 పడకల ఆసుపత్రి కానుందని, అందులో భాగంగా ఈరోజు రూ.5.5 కోట్ల వ్యయంతో డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేపట్టడం జరిగిందని, కేంద్ర రాష్ట్ర సహకారంతో ఈ నిర్మాణం ఏర్పాటు కావడం మనందరి అదృష్టమని, శరవేగంగా మౌలిక వసతుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ నిర్మాణం పూర్తయితే ఆసుపత్రి పరిసరాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా నియంత్రించేందుకు, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు, రోగులు మరియు వైద్య సిబ్బందికి మెరుగైన వాతావరణాన్ని కల్పించేందుకు దోహదపడుతుంది. జాతీయ స్థాయి యోగా, ప్రకృతి వైద్య పరిశోధనా సంస్థకు అనుబంధంగా ఏర్పాటవుతున్న ఈ 100 పడకల ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు , మండల పార్టీ అధ్యక్షులు శ్రీ గింజుపల్లి శివరాంప్రసాద్ ,కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కూష్మాండ దేవిగా పూజలు అందుకున్న దుర్గాదేవి...



దేవరకద్ర అక్టోబర్ 14 భారత్ రిపోర్టర్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంతో పాటు లక్ష్మీపల్లి కనకదుర్గ దేవాలయంలో దుర్గామాత కు ఘనంగా పూజలు నిర్వహించారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన శివాలయం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మంటపంలో దుర్గాదేవిని కూష్మాండ దేవిగా అలంకరించి పలువురు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి మహిళలు యువతులు పెద్ద ఎత్తున హాజరై రంగురంగుల పూలతో ముస్తాబు చేసిన బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో పూల బతుకమ్మలను మధ్యలో ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ దాండియా నిర్వహించారు.

### వెంకటేశ్వర స్వామిగా.....



దేవరకద్ర వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాతను వెంకటేశ్వర స్వామిగా ప్రత్యేకంగా అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ కల్వ కన్నయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన లలితా పారాయణం నిర్వహించి దేవాలయ ప్రాంగణంలో మహిళలు పిల్లలు పూలతో అలంకరించిన బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆట పాటలతో కోలాట ప్రదర్శనలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దేవరకద్ర దళితవాడ అంబేద్కర్ నగర్లో ప్రతిష్టించిన దుర్గామాతను మహా చండి దేవిగా అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. పలువురు మహిళలు యువకులు భవాని మాల ధరించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.



### మహా చండీ దేవిగా...

### లక్ష్మిపల్లి కనకదుర్గ దేవి ...



దేవరకద్ర మండలం లక్ష్మిపల్లి గ్రామంలోని కనకదుర్గ దేవి దేవాలయం లో అమ్మవారిని మహాచండి దేవిగా అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్త గ్రామ పెద్దలు , పలువురు భక్తులు దేవాలయంలో పూజలు నిర్వహించారు. రాత్రి దేవాలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు దొడ్డమ్మలు వేస్తూ బాలికలు కోలాట ప్రదర్శన చేస్తూ గ్రామస్తులను అలరించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన

### ఐ టీ డి ఎ ప్రాజెక్ట్ అధికారి చిత్తపులి నరేంద్ర పడాల్



పోలవరం జిల్లా, చింతూరు, కిరణ్ భారత్ రిపోర్టర్, అక్టోబర్ 14 : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించేందుకు చింతూరు ఐటిడిఎ లో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐ టీ డి ఎ ప్రాజెక్ట్ అధికారి చిత్తపులి నరేంద్ర పడాల్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 42 దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఆన్‌లైన్ ద్వారా పంపించి, నిర్దేశిత గడువులోగా ప్రతి సమస్యను పరిశీలించి తగిన పరిష్కారం అందించాలని ప్రాజెక్ట్ అధికారి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి, మాట్లాడుతూ ప్రజా సమస్యలకు వేగంగా పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అందే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి, సమస్య తీవ్రతను బట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేవలం కార్యాలయ స్థాయిలోనే కాకుండా అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీ పరిష్కారంలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్. రామతులసి, ఏ.పీ.ఓ (టీడబ్ల్యూ), ఐ.టి.డి.ఎ చింతూరు, ఎల్. శ్రీనివాసరావు, పీహెచ్ఓ, ఐ.టి.డి.ఎ చింతూరు, డివిజనల్ మేనేజర్ జిసిసి చింతూరు, ఏడీ పశుసంవర్ధక శాఖ, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సీడీపీఓలు, ఎంఈఓలు, ఎంఏఓలు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# నార్పలలో బస్టాండ్, 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి..

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి సిపిఐ వినతి

### అనర్హుల ఇంటి పట్టాలను రద్దు చేసి నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్

### సిపిఐ నాయకులతో సానుకూలంగా స్పందించిన శాసనసభ్యురాలు




నార్పల,అక్టోబర్ 14 (భారత్ రిపోర్టర్) ప్రతినిధి:- మండల కేంద్రమైన నార్పలలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నార్పల మండల కమిటీ ఆధ్వర్యంలో శింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ కి బుధవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర మాట్లాడుతూ..నార్పల పంచాయతీ పరిధిలో సరైన బస్టాండ్ సౌకర్యం లేకపోవడం వల్ల ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా నార్పల కొత్త బస్టాండ్ నుంచి సర్కిల్ వరకు తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున ఆ మార్గంలో ఫోర్ వే (నాలుగు వరుసల) రోడ్డును నిర్మించాలన్నారు. నడిమిదొడ్డి గ్రామం నుంచి గడ్డంనాగేపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారిందని,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మండలంలోని సిపిఐ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. నార్పల రెవిన్యూ పొలంలోని సర్వే నెంబర్ 94లో గత ప్రభుత్వం అనర్హులకు ఇచ్చిన ఇంటి పట్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రద్దు చేయాలని, నిరుపేదలైన నిజమైన లబ్ధిదారులకు మాత్రమే కొత్త పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నార్పల మండల ప్రభుత్వ ఆసుపత్రికి చుట్టుపక్కల మండలాల నుంచి నిత్యం వందలాది మంది రోగులు వస్తున్నారని, రోగుల రద్దీ దృష్ట్యా దీనిని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే...వీటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చాపల రామాంజి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య (గడ్డం నాగేపల్లి),నాయకులు నాగరాజు,నారాయణప్ప, సూరి, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నార్పల మండలంలో ఎన్నికల వేడి..

## రిజర్వేషన్లు ఖరారు కావడంతో సమీకరణాల చర్చలు షురూ!

### జడ్పీటీసీ 'అన్‌రిజర్వ్‌డ్ జనరల్'.. ఎంపీపీ స్థానం 'జనరల్ మహిళ'కు కేటాయింపు

### టికెట్ల కోసం ఆశావాహుల వేట.. అధిష్టానం వద్దకు పైరవీలు

నార్పల, అక్టోబర్ 14 (భారత్ రిపోర్టర్) ప్రతినిధి:- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నార్పల మండలంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మండల ఎంపీపీ స్థానం జనరల్ మహిళగా, జడ్పీటీసీ స్థానం అన్‌రిజర్వ్‌డ్ జనరల్ (ఓపెన్) గా రిజర్వేషన్లు ఖరారు కావడంతో మండల వ్యాప్తంగా ప్రధాన పార్టీలలో చర్చలు ఊపందుకున్నాయి. ఈ రెండు కీలక స్థానాలు ఓపెన్ కేటగిరీకి రావడంతో ఇరు ప్రధాన పార్టీలు ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. రిజర్వేషన్ల ప్రకటన వెలువడిన వెంటనే ఆశావాహులు రంగంలోకి దిగి, జిల్లా స్థాయి అగ్రనాయకుల ద్వారా అధిష్టానానికి తమ పేర్లను ప్రతిపాదించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొందరు ఆశావాహులైతే పార్టీ ఏదైనా పర్వాలేదు.. ఎన్నికల్లో ఎంతైనా ఖర్చు పెట్టడానికి సిద్ధం అంటూ మధ్యవర్తుల ద్వారా ఇరు ప్రధాన పార్టీల అగ్రనేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఎక్కడెక్కడ ఏ పార్టీ బలంగా ఉంది, ప్రత్యర్థిని ఢీకొట్టగల బలమైన అభ్యర్థులు ఎవరున్నారనే అంశాలపై నాయకులు బలాబలాలను బేరీజు వేసుకుంటున్నారు. కాగా, పార్టీలలో అంతర్గత వర్గపోరు ఉండడంతో ఇప్పటికే మధ్యవర్తుల ద్వారా రాజీ ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నట్లు సమాచారం. మండల వ్యాప్తంగా మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలు ఉండగా వాటి రిజర్వేషన్ల వివరాలు ఇలా ఖరారయ్యాయి. బండ్లపల్లి స్థానాన్ని ఎస్సీ మహిళకు, శోధనపల్లిని జనరల్ మహిళకు కేటాయించగా,బొందలవాడ మరియు కేసేపల్లి స్థానాలను జనరల్ (ఓపెన్) కు కేటాయించారు. అలాగే గడ్డం నాగేపల్లి,బి.పప్పూరు స్థానాలు ఎస్సీ జనరల్ గా, గంగనపల్లి స్థానం జనరల్ మహిళగా ఖరారయ్యాయి. దుగుమర్రి స్థానాన్ని బీసీ జనరల్ కు, వెంకటంపల్లి స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించగా, గూగూడు స్థానం జనరల్ కు,చామలూరు స్థానం జనరల్ మహిళకు దక్కాయి. ఇక నార్పల పరిధిలోని ఐదు స్థానాలను పరిశీలిస్తే.. నార్పల-1 బీసీ జనరల్ గా, నార్పల-2 బీసీ మహిళగా, నార్పల-3 మరియు నార్పల-4 స్థానాలు జనరల్ మహిళగా, నార్పల-5 స్థానం బీసీ జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ విధంగా రిజర్వేషన్లు వెలువడడంతో ఏ స్థానంలో ఎవరిని బరిలోకి దింపాలనే దానిపై పార్టీ పెద్దలు కసరత్తులు ముమ్మరం చేశారు. ఆయా పార్టీల నాయకులు వారి పరిధిలోని నివేదికలను సిద్ధం చేసి అధిష్టానానికి పంపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రిజర్వేషన్ల ప్రకటనతో నార్పల మండలంలో అప్పుడే ముందస్తు ఎన్నికల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్‌లో చేరిన...

### గూరకొండ బీఆర్ఎస్, బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు...

### కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



దేవరకద్ర అక్టోబర్ 14 భారత్ రిపోర్టర్ : దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో బుధవారం గూరకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్, బిజెపిలకు భారీ షాక్ తగిలింది. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పలువురు మహిళలు, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల పట్ల ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి, సర్పంచ్ చిన్నమ్మ, ఉసేనప్ప, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిలిచిపోయిన మీసేవ సేవలను వెంటనే పునరుద్ధరించాలి




కుప్పం: అక్టోబర్ 14 (భారత్ న్యూస్ రిపోర్టర్): కుప్పం మీసేవ, ఏపీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్న పలు సేవలను నిలిపివేయడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరోవైపు మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఉపాధి, ఆదాయం కోల్పోతున్నారని మీసేవ నిర్వాహకుల సమైక్య సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. నిలిచిపోయిన సేవలను వెంటనే పునరుద్ధరించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కోరుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యుడు, కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీకాంత్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల పునర్జారీ, పట్టాదారు పాస్‌పుస్తకాల పునర్ముద్రణ, నీటి పన్నుల చెల్లింపు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సేవలను నిలిపివేయడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో మీసేవ కేంద్రాల ద్వారా సులభంగా పొందగలిగిన సేవల కోసం ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్‌ఫోన్లు, అంతర్జాల వినియోగంపై అవగాహన లేని సామాన్య ప్రజలు అపరిచిత అంతర్జాల అనుసంధానాలను ఆశ్రయించి మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన సేవా కేంద్రాల ద్వారా సేవలు అందుబాటులో ఉంటే ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. మరోవైపు పునర్జారీ సేవలు నిలిచిపోవడంతో మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రధాన ఆదాయాన్ని కోల్పోతున్నారని, దీనిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటోందని సంఘ ప్రతినిధులు వివరించారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించడంతో పాటు తమ కుటుంబాలను పోషించుకునేందుకు మీసేవ కేంద్రాల నిర్వాహకులకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న మనమిత్ర సేవలతోపాటు మీసేవ, ఏపీ సేవ అంతర్జాల వేదికల్లో నిలిపివేసిన అన్ని సేవలను తిరిగి ప్రారంభించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గానికి చెందిన మీసేవ కేంద్రాల నిర్వాహకులు శ్రీనివాసమూర్తి, శంకర్, మంజునాథ్, సత్యవేలు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# 31వ వార్డు కార్పొరేటర్ టికెట్ కోసం వాసుపల్లి గణేష్ కుమార్‌కు బెవర మహేష్ విజ్ఞప్తి



విశాఖపట్నం అక్టోబర్ -14(భారత్ రిపోర్టర్) జిల్లా ఇంచార్జ్.: త్వరలో జరగనున్న జీవీఎంసీ కార్పొరేషన్ ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని 31వ వార్డు నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసుపల్లి గణేష్ కుమార్‌ను బెవర మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి తన రాజకీయ బయోడేటాను‌అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన అనంతరం పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న బెవర మహేష్, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 31వ వార్డు నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లడానికి, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. పార్టీ నాయకత్వం తనకు అవకాశం కల్పిస్తే వార్డు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని బెవర మహేష్ పేర్కొన్నారు. పార్టీ పట్ల తనకున్న విధేయతను, ప్రజలకు సేవ చేయాలనే తన సంకల్పాన్ని గుర్తించి 31వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు.

## 9వ అంతర్ జిల్లాల షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో చిత్తూరు జిల్లా బాలికల జట్టు విజయం

### విజేత క్రీడాకారిణులకు ఘన సన్మానం - అభినందించిన మహేష్



కుప్పం: అక్టోబర్ 14 (భారత్ న్యూస్ రిపోర్టర్): కుప్పం గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహించిన 9వ అంతర్ జిల్లాల షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్--2026లో చిత్తూరు జిల్లా బాలికల జట్టు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా విజేత క్రీడాకారిణులను చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఛైర్మన్ లయన్ ఏ. మహేష్ అభినందించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, క్రీడాకారిణులు తమ ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణతో ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించి చిత్తూరు జిల్లాకు గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు. క్రీడల్లో విజయాలు సాధించేందుకు నిరంతర సాధన, కఠోర శ్రమ, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారిణులు మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడాకారిణులకు శిక్షణ అందించి వారి విజయానికి కృషి చేసిన ,పి ఈ టి శేఖర్, వేణు, స్వాతి లను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలిచిన తల్లిదండ్రుల పాత్రను కూడా ప్రశంసించారు.ఈ విజయం క్రీడాకారిణుల కృషితో పాటు కోచ్‌లు,పి ఈ టి లు, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని పేర్కొంటూ, విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## సీతంరాజు సుధాకర్ సహకారంతో స్త్రీ ల జీవితంలో కొత్త వెలుగుకు స్వాగతం తల్లులకు ఘనంగా శ్రీమంతం

### విల్లూరి భాస్కర్, బొచ్చ రామిరెడ్డి.




విశాఖపట్నం అక్టోబర్ - 14 (భారత్ రిపోర్టర్) జిల్లా ఇంచార్జ్.: ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో గల నూతన 37వ వార్డులోని వెలంపేటలో గల జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ వర్యులు సీతంరాజు సుధాకర్ సారథ్యంలో, 37వ వార్డు మాజీ కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ మరియు బొచ్చ రామిరెడ్డి అధ్యక్షతన టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అంగరంగ వైభవంగా శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా గర్భిణీ స్త్రీలలో ఆనందాన్ని నింపేలా ప్రతి ఏడాది ఇటువంటి శ్రీమంతాల కార్యక్రమాలను నిర్వహిస్తూ, వారికి అండగా నిలవడం అభినందనీయమని తెలిపారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా, వాటిని టీడీపీ నాయకుల ద్వారా సీతంరాజు సుధాకర్ దృష్టికి తీసుకువస్తే, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ వేడుకలో పాల్గొన్న సీతం రాజు సుధాకర్ మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు పౌష్టికాహారం అందేలా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు ప్రతి నెల ఉచితంగా సంపూర్ణ పౌష్టికాహార కిట్ టేక్ హోమ్ రేషన్ అందిస్తున్నట్లు తెలిపారు. కాబోయే తల్లులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## నార్పల గ్రంథాలయానికి నూతన పుస్తకాలు




నార్పల అక్టోబర్ 14 (భారత్ రిపోర్టర్) ప్రతినిధి:– నార్పల మండల కేంద్రమైన గ్రంథాలయానికి నూతన పుస్తకాలు వచ్చినట్లు గ్రంథాలయ అధికారి కావేరి తెలిపారు.మండల కేంద్రమైన నార్పల లోని గ్రంథాలయంలో బుధవారం సాయంత్రం నూతన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం గ్రంథాల అధికారి కావేరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాల అధికారి మాట్లాడుతూ విద్యా ఉద్యోగలకు సంబంధించి గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు,నిరుద్యోగుల కోరిక మేరకు జిల్లా గ్రంథాలయ అధికారి శివప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్ ఆధ్వర్యంలో నూతన పుస్తకాలు గ్రంథాలయాలకు పంపిణీ చేశారన్నారు.వీటిని నార్పల మండలంలోని గ్రంథాలయ పాఠకులకువినియోగించుకోవాలన్నారు.ఈ పుస్తకాలను గ్రంథాలయ సమయాలలో పాఠకులు వచ్చి చదువుకోవచ్చునన్నారు. ఎంతోమంది నిరుద్యోగులు అభ్యర్థన మేరకే ఈ గ్రంథాలయానికి పుస్తకాలు వచ్చాయన్నారు. గ్రూప్2, పోలీస్ శాఖ, ఎస్ఎస్సి,బ్యాంకింగ్ సంబంధించిన సమాచారాన్ని కలిగినటువంటి పుస్తకాలను అందజేశారు అన్నారు. గ్రంథాలయ పాఠకులు వినియోగించుకోవాలన్నారు 100 రూపాయల డిపాజిట్ చెల్లిస్తే పుస్తకాలను ఇంటికి వెళ్లి చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆసాది లక్ష్మీనారాయణ, కే ఎల్ ఎన్ ప్రసాద్, భాష, గ్రంథాలయ పాఠకులు కోనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

### అక్టోబర్ 28న పోలింగ్.. 30న ఓట్ల లెక్కింపు

కుప్పం: అక్టోబర్ 14 : కుప్పం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ సభ్యుల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రకటన మేరకు ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు కుప్పం మున్సిపల్ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాసరావు ఎన్నికల షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్ 16వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. అక్టోబర్ 18వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంటుంది. అక్టోబర్ 19వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. అనంతరం అక్టోబర్ 21వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు.

### 28న పోలింగ్.. 30న ఓట్ల లెక్కింపు

కుప్పం మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 28వ తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. అవసరమైతే అక్టోబర్ 29వ తేదీ గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తిరిగి పోలింగ్ నిర్వహించేలా షెడ్యూల్‌లో పేర్కొన్నారు. అక్టోబర్ 30వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది.

### మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ

కుప్పం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిలర్ల వెయిటింగ్ రూమ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో చైర్‌పర్సన్ పదవికి సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వార్డుల వారీగా నామినేషన్ల స్వీకరణకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌తో పాటు మొదటి అంతస్తులో దక్షిణ, ఉత్తర గదులను కేటాయించారు. 1, 2వ వార్డుల నుంచి 22, 23వ వార్డుల వరకు నామినేషన్ల స్వీకరణకు కౌన్సిల్ హాల్‌లో కేంద్రాలను ఏర్పాటు చేశారు.

24, 25వ వార్డులు, 26, 30వ వార్డులకు మొదటి అంతస్తులోని దక్షిణ గదిని కేటాయించారు. 27, 28, 29వ వార్డులతో పాటు 31, 32వ వార్డులకు మొదటి అంతస్తులోని ఉత్తర గదిలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీలోని 32 వార్డులకు సంబంధించి ఎన్నికల ప్రక్రియను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు.

# ప్రాంతీయ పెట్టుబడుల సదస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

### అక్టోబర్ 26న శ్రీసిటీలోని క్రియ యూనివర్సిటీలో ప్రాంతీయ పెట్టుబడుల సదస్సు
### అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
### ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, అక్టోబర్ 14: శ్రీసిటీలోని క్రియ యూనివర్సిటీలో ఈ నెల 26న నిర్వహించనున్న ప్రాంతీయ పెట్టుబడుల సదస్సుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా





కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సదస్సు నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ షన్మోహన్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవి సన్నారెడ్డితో కలిసి కలెక్టర్ క్రియ యూనివర్సిటీలో ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. సదస్సుకు హాజరయ్యే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఇతర ప్రతినిధులకు అసౌకర్యం కలగకుండా వేదిక, సమావేశ మందిరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, పార్కింగ్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, రూట్ మ్యాపింగ్‌పై పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, సదస్సు ప్రాంగణంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ షన్మోహన్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ, పోలీసు, రెవెన్యూ, శ్రీసిటీ, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి శాఖ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణకు అనుకూల వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. ఈ




కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డి, శ్రీసిటీ జనరల్ మేనేజర్ భగవాన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయభరత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులు, డీఆర్‌డీఏ అధికారి, శ్రీసిటీ డీఎస్పీ శ్రీనివాసులు, శ్రీసిటీ అధికారులు, సత్యవేడు, సూళ్లూరుపేట, వరదయ్యపాళెం, తడ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఎస్వీ ఫార్మసీ కాలేజీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

### బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణల నివారణపై అవగాహన
### బాలల హక్కులు, మహిళల భద్రత, మానవ అక్రమ రవాణాపై చైతన్యం
### పిల్లల అత్యవసర సహాయం కోసం 1098, 112 నంబర్లపై అవగాహన




చిత్తూరు, అక్టోబర్ 14: : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్‌వీఎస్ నగర్‌లోని ఎస్వీ ఫార్మసీ కాలేజీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఎస్. భారతి విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, టీనేజ్



గర్భధారణల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, విద్యకు ఆటంకాలు, ఇతర దుష్పరిణామాలను వివరించారు. చట్టప్రకారం బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయడం నిషేధమని తెలిపారు. పిల్లలు చదువును కొనసాగించేలా కుటుంబాలు, సమాజం సహకరించాలని సూచించారు. యువతలో ఆత్మహత్యల నివారణపై మాట్లాడుతూ, పరీక్షల ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఒంటరితనం వంటి ఇబ్బందులు ఎదురైనప్పుడు స్నేహితులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులతో మాట్లాడాలని సూచించారు. అవసరమైనప్పుడు కౌన్సెలింగ్, ఇతర సహాయం తీసుకోవాలని తెలిపారు. మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తూ, పిల్లలను శ్రమ, లైంగిక దోపిడీ, బలవంతపు భిక్షాటన వంటి కార్యకలాపాలకు వినియోగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



అపరిచితుల అనుమానాస్పద ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి ఘటనలు గుర్తిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. పోక్సో చట్టం గురించి వివరిస్తూ, 18 ఏళ్లలోపు పిల్లలపై లైంగిక వేధింపులు తీవ్రమైన నేరమని తెలిపారు. సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శపై పిల్లలకు అవగాహన కల్పించాలని, వేధింపులకు గురైతే నమ్మకమైన వ్యక్తికి వెంటనే తెలియజేయాలని సూచించారు. ఆడపిల్లలకు విద్య, ఆరోగ్యం, భద్రతతో కూడిన వాతావరణం కల్పించడంలో కుటుంబాలు, పాఠశాలలు, సమాజం సమిష్టిగా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ఏదైనా ఆపద ఎదురైతే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు, అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్యామ్ సుగుణ కుమారి, జిల్లా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ సుబ్రమణ్యం, ఎస్వీ ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతీశ్వరి, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇందిరా, సీడబ్ల్యూసీ సభ్యుడు సురేష్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ ప్రవీణ, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసాద్, మెప్మా డీపీఎం జయంతి, రియల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రామారావు, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్‌లైన్, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

### ఎన్నికల కమిషన్ సూచనలు, నిబంధనల మేరకే విధులు నిర్వర్తించాలి
### నామినేషన్ల స్వీకరణ, పరిశీలనలో పొరపాట్లకు తావివ్వకూడదు
### ఆర్వోలు, ఏఆర్వోలకు ప్రత్యేక శిక్షణలో కలెక్టర్ సుమిత్ కుమార్ దిశానిర్దేశం



చిత్తూరు, అక్టోబర్ 14: : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు) సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. బుధవారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో మేయర్, వార్డు సభ్యుల ఎన్నికల విధులకు నియమితులైన ఆర్వోలు, ఏఆర్వోలకు మాస్టర్ ట్రైనర్లతో ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని, విధుల్లో తప్పులు జరిగితే సంబంధిత ఆర్వోలే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని, అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, నిబంధనల ప్రకారం ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. సందేహాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప సొంత నిర్ణయాలు తీసుకోకూడదన్నారు. నామినేషన్ల పరిశీలన, తిరస్కరణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తిరస్కరణకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని సూచించారు. తిరస్కరించిన నామినేషన్లపై కమిటీ విచారణ చేపడుతుందని తెలిపారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 60 వార్డులకు సంబంధించి 15 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆర్వోలు, ఏఆర్వోలు తమకు కేటాయించిన డివిజన్లలో ఓటర్ల జాబితాలు, ఓటర్ల ప్రాతిపదికన రిజర్వేషన్ల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా ఓటర్ల జాబితాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆర్వో హ్యాండ్‌బుక్, ఎన్నికల మార్గదర్శకాలు, అభ్యర్థుల హ్యాండ్‌బుక్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ బి. వెంకటేష్, కమిషనర్ పి. నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్, డీఎల్‌డీఓ రవికుమార్, మేయర్ రిటర్నింగ్ అధికారి పుల్లారెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి సునీల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ తెలుగు దినపత్రిక
BHARAT REPORTER రిపోర్టర్



## తీహార్ జైల్లో సీజేపీ నేతలు.. బెయిల్ పిటిషన్ దాఖలు



న్యూఢిల్లీ: జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన వ్యవహారంలో అరెస్టయిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను కోర్టు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపడంతో తీహార్ జైలుకు తరలించారు. భద్రతా కారణాలు, విచారణ నిబంధనల దృష్ట్యా వీరిద్దరినీ ఒకే చోట కాకుండా వేర్వేరు జైళ్లలో ఉంచారు. సౌరవ్ దాస్‌ను జైలు నంబర్ 2లో ఉంచగా, అశుతోష్ రాంకాను తీహార్‌లోని జైలు నంబర్ 4లో ఉంచారు. ఇటీవల నిరసన ప్రదేశాల జాబితా నుంచి తొలగించిన జంతర్ మంతర్ పరిసరాల్లో చట్టవిరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలతో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఇచ్చిన హామీలను అతిక్రమించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించారని, రిపీట్ అఫెండర్లుగా భావిస్తూ వీరిపై బీఎన్ఎస్ఎస్ సెక్షన్ల కింద చర్యలు చేపట్టి జైలుకు పంపారు. ఇదే వ్యవహారంలో మరో సభ్యుడు అజింక్యా షిండేకు షరతులతో కూడిన బెయిల్ లభించగా, ఈ ఇద్దరు కీలక నేతలు మాత్రం తీహార్ జైలు పాలయ్యారు. ప్రస్తుతం తీహార్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ వారి తరపు న్యాయవాదులు పాటియాలా హౌస్ కోర్టులో రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. వీరి నిర్బంధం, జైలుకు తరలించిన విధానంపై రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చ మొదలైంది. వీరి బెయిల్ పిటిషన్‌పై కోర్టు నిర్ణయం వెలువడే వరకు ఇద్దరూ తీహార్‌లోని నిర్దేశిత జైలు గదుల్లోనే న్యాయపరమైన కస్టడీలో ఉండనున్నారు.

## జైపూర్‌లో 'డ్రీమ్‌లైనర్' అత్యవసర ల్యాండింగ్




న్యూఢిల్లీ: జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నగరం నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ (విమానం నం. AI 2030)కు బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. దీంతో అప్రమత్తమైన అధికారులు విమానాన్ని వెంటనే రాజస్థాన్‌లోని జైపూర్ విమానాశ్రయానికి మళ్లించారు. బుధవారం ఉదయం 9:45 గంటల సమయంలో ఈ విమానం జైపూర్ విమానాశ్రయంలో అత్యవసరంగా, సురక్షితంగా ల్యాండ్ అయింది. హైజాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో అనుసరించే అత్యున్నత స్థాయి భద్రతా నిబంధనలను అధికారులు వెంటనే అమలు చేశారు. విమానం నేలపైకి చేరిన తర్వాత భద్రతా సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తూ, నిచ్చెనలు ఏర్పాటు చేసి ప్రయాణికులను కిందకు దించారు. అనంతరం విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, వచ్చిన బాంబు బెదిరింపు కేవలం నకిలీదని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులు, సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని విమానాశ్రయ వర్గాలు తెలిపాయి. తనిఖీలు పూర్తయ్యాక ప్రయాణికులు, సిబ్బందికి తదుపరి అనుమతులు ఇచ్చారు. ఈ అసౌకర్యానికి గాను ప్రయాణికులకు ఉచితంగా ఇతర ప్రయాణ ఏర్పాట్లు చేసుకునేందుకు (రీషెడ్యూలింగ్) అవకాశం కల్పించడంతో పాటు, ప్రయాణాన్ని రద్దు చేసుకోవాలనుకునే వారికి పూర్తి రుసుమును రీఫండ్ చేస్తామని ఎయిర్ ఇండియా ప్రకటించింది.

## సీజేపీ నేతల అరెస్టు పిరికిపంద చర్య: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: జంతర్ మంతర్ వద్ద జాతీయ జెండా ఎగురవేస్తూ శాంతియుతంగా నిరసన తెలపడం నేరం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ కారణంతో యువ నేతలను జైలుకు పంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ ప్రాంతంలోకి అనుమతి లేకుండా ప్రవేశించారనే ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలను జ్యుడీషియల్ కస్టడీకి పంపడంపై ఆయన స్పందించారు. మంగళవారం సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలతో పాటు సీజేపీ ముంబై సమన్వయకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు బారికేడ్లను దాటి జంతర్ మంతర్ ప్రాంతంలోకి ప్రవేశించి జాతీయ జెండాను ప్రదర్శించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బుధవారం ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలకు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. అయితే, శిండే అనే మరో వ్యక్తి శాంతి బాండ్‌పై సంతకం చేసిన అనంతరం విడుదలయ్యేందుకు అనుమతించారు. సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలపై గతంలో సంతకం చేసిన శాంతి బాండ్ల నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు జంతర్ మంతర్‌లోకి అక్రమంగా ప్రవేశించారనే అభియోగాలు ఉన్నాయి. జంతర్ మంతర్‌ను ఇప్పటికే నిరసన ప్రదేశంగా గుర్తింపు నుంచి తొలగించిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ పరిణామాలపై రాజకీయంగా చర్చ మొదలైంది. ఈ అంశంపై రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసనలో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం నేరం కాదని పేర్కొన్నారు. అలా చేసినందుకు యువతను జైలుకు పంపడం పిరికిపంద చర్య అని విమర్శించారు. విద్యార్థులు, యువత, పాత్రికేయులు, ఇండియా కూటమి నేతలు వేర్వేరు వేదికలపై ఉన్నప్పటికీ, రాజ్యాంగం కల్పించిన హక్కులను కోరుకోవడమే వారి ఉమ్మడి లక్ష్యమని తెలిపారు. జంతర్ మంతర్ భారత ప్రజలకు చెందిన ప్రదేశమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రజల నిరసన హక్కులను కాపాడేందుకు ఆ ప్రాంతాన్ని తిరిగి సాధిస్తామని తన పోస్టులో పేర్కొన్నారు. యువత, పాత్రికేయులు, ప్రతిపక్ష కూటమి చేపడుతున్న నిరసనలను పౌరుల రాజ్యాంగ హక్కుల కోసం జరుగుతున్న పోరాటంగా ఆయన అభివర్ణించారు.

## ప్రశ్నించే గొంతులను అణిచివేయడం ప్రమాదకరం.. కేటీఆర్



హైదరాబాద్: దేశ భవిష్యత్తు కోసం జెన్‌జీ యువత పోరాడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వ్యవస్థను ప్రక్షాళన చేయాలనుకునే యువతను జైలులో పెట్టడం అ భద్రతాభావానికి నిదర్శనమని తెలిపారు. సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాపై ట్రెస్‌పాసింగ్ కేసులు పెట్టడం అన్యాయం జంతర్ మంతర్ వద్ద జాతీయ జెండాలు ప్రదర్శించినందుకు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీనా? అని ప్రశ్నించారు. సీజేపీ నేతలకు ఐదు రోజుల కస్టడీ విధించడంపై ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను జైలుకు పంపడం దేశంలో మరో ఎమర్జెన్సీని తలపిస్తోందని నిరసనలు, ఉద్యమాల ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ప్రజాస్వామ్యానికి అసమ్మతే పునాది.. నిరసన తెలిపే హక్కును కాపాడాలిని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం దేశ భవిష్యత్తు కోసం యువత చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# సంక్షోభాలపై కొత్త చూపు



ఎప్పటికప్పుడు కొత్తగా వచ్చిపడే సమస్యల పర్యవసానంగా ఏర్పడే సంక్షోభాలనూ, ఆర్థిక వ్యవస్థలకు ఎదురయ్యే విపత్తులనూ ఎదుర్కొనడానికి మెరుగైన పరిష్కారాలనూ, నమూనాలనూ సూచించిన అమెరికా ఆర్థిక నిపుణులు ప్రొఫెసర్ రాబర్ట్ ఈ హాల్, ప్రొఫెసర్ మైకేల్ వుడ్‌ఫోర్డ్‌లకు ఈ ఏడాది ఆర్థిక శాస్త్రంలో నోబెల్ పురస్కారం ప్రకటించారు. దేన్నయినా అత్యంత సంక్లిష్టమైనదని చెప్పడానికి రాకెట్ సైన్స్‌తో పోలుస్తారు. కానీ సామాజిక శాస్త్రాలూ, మరీ ముఖ్యంగా అర్థశాస్త్రం రాకెట్ సైన్స్‌ను మించి క్లిష్టమైనవి. వ్యక్తులు ఎలా ఆలోచిస్తారు... దేని ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకుంటారు... ఒక సమూహంగా వారు ఎలాంటి పరిశీలనలు చేస్తారు... స్పందిస్తారు అనేది తెలుసుకోవటం చిన్న విషయం కాదు. సమాజాల ఎదుగుదల, వాటి ఆలోచనల తీరుతెన్నులూ, అక్కడుండే అసమానతలూ, వాటిని నియంత్రిస్తున్న వ్యవస్థలూ వ్యక్తుల ఆలోచనల్ని ప్రభావితం చేస్తాయి. నోబెల్ పురస్కారాల ప్రదానం మొదలైన 1901నాటికి కేవలం భౌతిక, రసాయన, వైద్య, సాహిత్య, ప్రపంచ శాంతి రంగాల్లో కృషిచేసినవారికే పరిమితమై ఉండేది. 1968లో ఆర్థిక శాస్త్రాన్ని కూడా చేర్చారు. 1974లో ఆర్థికరంగ నోబెల్ సంయుక్తంగా అందుకున్న ఆర్థికరంగ నిపుణులు గున్నార్ మిర్డాల్, ఫ్రెడరిక్ వాన్ హయక్‌లిద్దరూ భిన్న దృక్పథాలకు చెందినవారు. గున్నార్ మిర్డాల్ ఉదారవాది, హయక్ సంప్రదాయవాది. కానీ ఇద్దరూ ఈ పురస్కారాన్ని రద్దు చేయటమే ఉత్తమమని సూచించారు. అందుకు వారు చెప్పిన కారణాలు కొంత వింతగానే ఉన్నాయి. విజ్ఞాన శాస్త్రాల్లో కృషిచేసే నిపుణుడి పరిధినీ, పరిమితులనూ గుర్తుచేయటానికి నిరంతరం సహ నిపుణులుంటారుగానీ... ఆర్థికవేత్తల ప్రభావం వెనువెంటనే ప్రభుత్వాలతోపాటు సమాజంలోని వ్యక్తులపైనా, వర్గాలపైనా పడుతుందనీ వాన్ హయక్ వాదన. అనంతరకాలంలో గున్నార్‌ది కూడా ఇదే రకమైన వాదన. ఇద్దరం పరిశోధనల్లో కలిసి పనిచేయనప్పుడు కేవలం తమ నిష్పాక్షికతను చాటుకోవటానికే నోబెల్ కమిటీ వేర్వేరు దృక్పథాలున్న తమను లౌక్యంగా ఎంపిక చేసిందన్నది ఆయన విమర్శ. ఇప్పుడు నోబెల్ పురస్కారం పొందిన రాబర్ట్, వుడ్‌ఫోర్డ్‌లిద్దరూ వేర్వేరుగా చేసిన పరిశీలనలు ఎన్నదగినవి. వీటిని ఇప్పటికే చాలా దేశాలు అనుసరిస్తున్నాయి. ద్రవ్యోల్బణం, వినియోగం, ఉత్పత్తి మధ్య ఉన్న సంబంధాలను స్థూల దృష్టితో చూడటంకాక సూక్ష్మ స్థాయిలో కుటుంబాలు, వ్యాపారసంస్థలు ఏయే అంశాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటాయో, ఎలా వ్యవహరిస్తాయో అంచనా వేయటం ఉత్తమమని వారు సూచించారు. అమెరికాను ముంచెత్తిన 2008నాటి ఆర్థిక మాంద్యం రెండో మహా మాంద్యంగా మారకుండా ఈ నిపుణులిద్దరి సూచనలూ... ముఖ్యంగా ఆర్థికవేత్త కీన్స్ విధానాన్ని వుడ్‌ఫోర్డ్ మరింత అభివృద్ధి చేసిన నమూనా తోడ్పడ్డాయి. అయితే వీరు సూచించిన నమూనాల పాత్ర పరిమితంగానే... అది కూడా సాధారణ సమయాల్లో మాత్రమే ఉంటుందన్న విమర్శ కూడా లేకపోలేదు. మొన్నీమధ్య మన రిజర్వ్ బ్యాంకు రెపో రేటును 0.25 శాతం పెంచి వడ్డీరేటును 5.5 శాతానికి ఖరారు చేసింది. చమురు ధరలు పెరగటంవల్ల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరిగి వ్యాపారాలపై భారం పడి ద్రవ్యోల్బణం అధికమవుతుంది. ధరలు పెరుగుతాయి. జనంలో ఆందోళన మొదలవుతుంది. వెనువెంటనే రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లను పెంచుతుంది. దాంతో రుణాలు ప్రియమై, జనం వాటి జోలికిపోరు. పైగా ఖర్చు తగ్గించుకుంటారు. వ్యాపారులు కూడా తక్కువ రుణాలతో సరిపెడతారు. ఈ స్థితి డిమాండును తగ్గించి ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెస్తుంది. కానీ వడ్డీరేటు పెంపు మరీ ఎక్కువైతే ఆర్థిక మందగమనానికి... తక్కువైతే ద్రవ్యోల్బణ విజృంభణకూ దారితీయొచ్చు. కుటుంబాల నిర్ణయాలు, వ్యాపారవేత్తల ధరల నిర్ణయాలు, రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల నిర్ణయాలు పరస్పరం అనుసంధానించి ఉంటాయని, వీటిని పరిగణనలోకి తీసుకుంటేనే సరైన అంచనా సాధ్యపడుతుందని ఈ నిపుణులిద్దరూ నిరూపించారు. సంక్షోభాలను అధిగమించేందుకు మెరుగైన నమూనాల అన్వేషణ నిరంతర ప్రక్రియ. ఆ ప్రక్రియను కొనసాగించటమే రాబర్ట్, వుడ్‌ఫోర్డ్‌ల ప్రత్యేకత.

## 9/11 రోజున ట్రంప్ ఎక్కడున్నారు? ఆయన వాదనలో వాస్తవమెంత?



ఇటీవల ఫాక్స్ న్యూస్‌లో ప్రసారమైన ఒక ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 9/11 రోజున తాను రెండో విమానం వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని సౌత్ టవర్‌ను ఢీకొట్టడం చూశానని హోస్ట్ ట్రే గౌడీతో అన్నారు. ఈసారి ఆయన చేసిన కొత్త వాదన ఏమిటంటే.. దాడి సమయంలో కూలిపోతుందేమోననే భావన కలిగించిన ఒక భవనం నుండి ఫైర్‌ఫైటర్స్ తనను ఎత్తుకుని బయటకు తీసుకెళ్లారని చెప్పారు. 2026, సెప్టెంబర్ 8న వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. 9/11 దాడుల 25వ వార్షికోత్సవానికి కొద్ది రోజుల ముందు ఎమర్జెన్సీ రెస్పాండర్స్ గౌరవార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ఫైర్‌ఫైటర్స్ రక్షించిన తీరు..

దాడులు జరిగిన కొద్దిసేపటికే తమ ఉద్యోగుల బృందాన్ని సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లినట్లు ట్రంప్ చెప్పారు. సమీపంలోని 'వన్ లిబర్టీ ప్లాజా' భవనం.. దీనిని ఆయన 'యునైటెడ్ స్టేట్స్ స్టీల్ బిల్డింగ్' అని పేర్కొన్నారు. దాని నుండి విరిగిపడుతున్న శబ్దాలు రావడం ప్రారంభమైనప్పుడు, ఇద్దరు ఫైర్‌ఫైటర్స్ తనను పట్టుకుని సురక్షితంగా బయటకు తీసుకెళ్లారని ఆయన తెలిపారు. సీఎన్ఎన్ కథనం ప్రకారం, ట్రంప్ ఈ సంఘటనను వివరిస్తూ ఇలా అన్నారు..' నేను న్యూయార్క్‌లో ఒక పెద్ద భవనాన్ని నిర్మిస్తున్నాను, ఘటన జరిగిన వెంటనే నా బృందాన్ని అక్కడికి తీసుకెళ్లాను. యునైటెడ్ స్టేట్స్ స్టీల్ బిల్డింగ్ కదిలిపోతోంది. నిజంగానే శబ్దాలు వస్తున్నాయి. అది కూలిపోతుందని మేము అనుకున్నాం. అది నేటికీ అలాంటి శబ్దాలు చేస్తూనే ఉంది. కానీ అది ఎప్పుడూ కూలిపోలేదు, అది నాకు గుర్తుంది. ఆ ఇద్దరు ఫైర్‌మెన్‌లను నేను ఎప్పటికీ మర్చిపోలేను.' అనిఅన్నారు.

### 'ఆ భవనం కూలిపోతుందని..'

'అది మాపై పడిపోతుందని మేము భావించాం, అప్పుడు ఇద్దరు ఫైర్‌మెన్ నన్ను పట్టుకున్నారు. 'ఇక్కడి నుండి వెళ్లిపోవాలి' అని వారు చెప్పారు. నిజంగానే వారు నన్ను పైకి ఎత్తుకున్నారు. నన్ను ఎత్తుకుని నాతో పాటు పరుగెత్తడం మొదలుపెట్టారు. నేను 'మిత్రులారా, నేను స్వయంగా పరుగెత్తగలను' అని చెప్పాను. కానీ వారు నన్ను మోసుకుంటూ వెళ్లారు. వారు ఆ భవనం కూలిపోతుందని వారు భావించారు. అయినప్పటికీ అది కూలలేదు.' అని అన్నారు. ట్రంప్ చేసిన ఈ కొత్త వాదనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే ఆ రోజున ట్రంప్ 'వన్ లిబర్టీ ప్లాజా' లోపల ఉన్నారని లేదా ఫైర్‌ఫైటర్స్ ఆయనను అక్కడి నుండి బయటకు తీసుకొచ్చారని ధృవీకరించే బహిరంగ ఆధారాలు గానీ, రికార్డులు గానీ ఏవీ లేవు.

### 'సహాయక చర్యల్లో పాలుపంచుకున్నా'

9/11 గురించి ఆయన చెప్పిన ఉదాహరణ ఇదొక్కటే కాదు..దాడుల అనంతర పరిస్థితులను తాను చూశానని, సహాయక చర్యల్లో పాలుపంచుకున్నానని గతంలో కూడా ఆయన పలుమార్లు పేర్కొన్నారు. అయితే ఆయన ప్రకటనలలో ఎప్పటికప్పుడు చాలా మార్పులు కనిపించాయి. 2026 ఆగస్టులో 'నేను రెండో విమానం ఢీకొట్టడం చూశాను' అని ట్రంప్ అన్నారు. ఫాక్స్ న్యూస్‌లో ప్రసారమైన ఒక ఇంటర్వ్యూలో, ట్రంప్ హోస్ట్ ట్రే గౌడీకి రెండో విమానం వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని సౌత్ టవర్‌ను ఢీకొట్టడం చూశానని చెప్పారు. అదే ఇంటర్వ్యూలో, తాను న్యూయార్క్‌లో ఒక పెద్ద భవనాన్ని నిర్మిస్తున్నానని, దాడుల మరుసటి రోజే తన నిర్మాణ కార్మికులతో కలిసి అక్కడికి వెళ్లినట్లు కూడా ట్రంప్ చెప్పారు.

### 'చాలా మంది దూకడం చూశాను'

2016లో బఫెలోలో జరిగిన ఎన్నికల ర్యాలీలోనూ ఆయన ఇలాంటి వాదనే చేశారు. ' ఆరోజు జనం భయాందోళనల మధ్య ఉన్నారు. శిథిలాలను తొలగించడంలో సహాయం చేసిన ప్రతి వ్యక్తి.. నేను అక్కడ ఉన్నాను, నేను చూశాను, నేను కూడా కొద్దిగా సహాయం చేశాను. మనందరిపై ఏమి పడబోతోందో ఎవరికీ తెలియదు' అని చెప్పారన్నారు. 2015లో ట్రంప్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ నుండి ప్రజలు కిందకు దూకడం తాను చూశానని విచిత్రమైన వాదన చేశారు. ఆయన అపార్ట్‌మెంట్ దాడులు జరిగిన ప్రదేశానికి నాలుగు మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ, 'చాలా మంది దూకారు, నేను దానిని చూశాను. నా అపార్ట్‌మెంట్ నుండి ఒక దృశ్యం కనిపించేది... నేను కనీసం 10 మంది దూకడం చూశాను' అని చెప్పారు.

### 'ఎలాంటి ప్రామాణిక ఆధారాలు లేవు'

అదే ఏడాది, జెర్సీ సిటీలో వేలాది మంది ప్రజలు (ప్రత్యేకించి అరబ్ వర్గం వారు) భవనం కూలిపోతున్నప్పుడు వేడుకలు చేసుకోవడం తాను చూశానని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ వాదనకు సైతం ఎలాంటి ప్రామాణిక ఆధారాలు ఎన్నడూ లభించలేదు. కాగా 9/11 సహాయక చర్యల సమయంలో న్యూయార్క్ ఫైర్ డిపార్ట్‌మెంట్‌లో బెటాలియన్ చీఫ్‌గా పనిచేసిన రిచర్డ్ ఎల్లెస్ 2019లో 'పొలిటిఫ్యాక్ట్'తో మాట్లాడుతూ, ట్రంప్ 'గ్రౌండ్ జీరో'లో ఉన్నారన్న విషయం గానీ లేదా అక్కడికి కార్మికులను తీసుకువచ్చారన్న విషయం గానీ తనకు తెలియదని చెప్పారు. 'ఖచ్చితంగా దీనికి సంబంధించిన రికార్డు ఉండాలి, ఎందుకంటే అక్కడ పనిచేసిన ప్రతి ఒక్కరూ పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణలోనే పనిచేశారు' అని ఎల్లెస్ స్పష్టం చేశారు.

### 'అదే నిజమైతే ప్రధాన వార్తగా వచ్చేది'

దాడులు జరిగిన కొద్ది రోజుల తర్వాత, సెప్టెంబర్ 13, 2001న ట్రంప్ గ్రౌండ్ జీరో సమీపంలో కనిపించిన మాట వాస్తవమే. ఆ రోజు ఆయన జర్మన్ టీవీ ఛానల్ ఎన్24తో మాట్లాడుతూ, తమ 100 మందికి పైగా కార్మికులు అక్కడ ఉన్నారని, మరో 125 మంది వస్తున్నారని చెప్పారు. ఆ సమయంలో సైట్ వైపు వెళ్తున్న పోలీసు అధికారులకు ట్రంప్ హై-ఫైవ్ ఇచ్చినట్లు 'అసోసియేటెడ్ ప్రెస్' కూడా వార్త రాసింది. అయితే ట్రంప్ జీవిత చరిత్ర రచయిత టిమోతీ ఓ బ్రియన్ స్పందిస్తూ, ఆ సమయంలో ట్రంప్ ఆర్గనైజేషన్‌లో కేవలం డజను మంది మాత్రమే పనిచేస్తున్నారని, అందువల్ల వందలాది మంది కార్మికులు ట్రంప్ వద్ద అందుబాటులో ఉండటం సాధ్యం కాదన్నారు. ట్రంప్ ఆర్గనైజేషన్ మాజీ నిర్మాణ కార్యనిర్వాహకురాలు బార్బరా రెస్ కూడా ఈ వాదనలను తప్పుబడుతూ, 'ఒకవేళ ఆయన అక్కడ ఉండి, ఫైర్‌ఫైటర్స్ ఆయనను ఎత్తుకెళ్లినట్లయితే, మరుసటి రోజు 'ది టైమ్స్' పత్రికలో అది ప్రధాన వార్త అయ్యేది' అని పేర్కొన్నారు. 2001 సెప్టెంబర్ 11న రెండు విమానాలు న్యూయార్క్ నగరంలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని ట్విన్ టవర్స్‌ను ఢీ కొన్నాయి. ఈ ఘటనను 9/11గా చెబుతుంటారు.

# ఇరాన్ కొత్త గేమ్.. ట్రంప్--నెతన్యాహుకు చుక్కలే!

ఇరాన్ యుద్ధంలో మరో కీలక మలుపు! అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో సైనికంగా దెబ్బతిన్నా.. హార్ముజ్ జలసంధి వద్ద కొత్త వ్యూహాలతో ఇరాన్ ఎదురుదాడికి దిగుతోంది. చమురు నౌకలపై దాడులను పెంచడంతో పాటు, తమ ఆంక్షలను ఉల్లంఘించే నౌకలకు ఈ మార్గాన్ని మూసివేయాలని భావిస్తోంది. ప్రపంచ చమురు ధరలు తగ్గకుండా చూడటం, నవంబర్ 3న జరిగే అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్ రిపబ్లికన్ల అవకాశాలను దెబ్బతీయడం కూడా తమ వ్యూహంలో భాగమని ఇరాన్ అధికారులు చెబుతున్నారు. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ భారీ సైనిక దాడులు చేయాలా? లేదంటే ఆర్థిక ఆంక్షలు, నౌకాదళ దిగ్బంధనంతో ఒత్తిడి కొనసాగించాలా? అనే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సందిగ్ధంలో ఉన్నాడట. ఇటు ఇరాన్ అణు కార్యక్రమం తిరిగి ఊపందుకుంటోందన్న ఆందోళనతో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కొత్త దాడులకు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

### హార్ముజ్ వద్ద కొత్త ఎత్తుగడలు

ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి హార్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోంది. యుద్ధానికి ముందు ప్రపంచ చమురు, ఎల్ఎన్‌జీ రవాణాలో దాదాపు ఐదో వంతు ఈ మార్గం నుంచే సాగేది. నౌకల రాకపోకలను పరిమితం చేసి అమెరికాపై ఒత్తిడి పెంచాలని టెహ్రాన్ భావిస్తోంది. గత పది రోజులుగా దాడుల వ్యూహాన్ని మార్చినట్లు ఇద్దరు సీనియర్ ఇరాన్ అధికారులు రాయిటర్స్‌కు వెల్లడించారు.

### చిన్న పడవలతో నిఘా.. ఆపై దాడులు!

అమెరికా దాడుల్లో ఇరాన్ రాడార్ వ్యవస్థలు దెబ్బతినడంతో ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కొత్త పద్ధతిని అనుసరిస్తున్నట్లు అమెరికా సైనిక అధికారి తెలిపారు. ఆయుధాలు లేని చిన్న పడవల్లో నిఘా సిబ్బందిని పంపి, అమెరికా నౌకాదళంతో పాటు ఇతర లక్ష్యాల కదలికలను గుర్తిస్తున్నట్లు వివరించారు. గత వారం ఇలాంటి ఓ పడవలోని సిబ్బంది సమాచారాన్ని ఐఆర్‌జీసీకి చేరవేస్తున్నట్లు గుర్తించిన అమెరికా బలగాలు వారిని బయటకు పంపించి, పడవను ధ్వంసం చేశాయని తెలిపారు. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదన్నారు.

### గల్ఫ్ ఆఫ్ ఒమన్ వరకూ విస్తరణ?

హార్ముజ్‌కే పరిమితం కాకుండా గల్ఫ్ ఆఫ్ ఒమన్, ఖతార్, యూఏఈ తీరాలకు సమీపంలోని సముద్ర జలాల్లోనూ కార్యకలాపాలను విస్తరించాలన్నది ఇరాన్ వ్యూహంగా కనిపిస్తోంది. గత 48 గంటల్లో ట్యాంకర్లతో సహా వాణిజ్య నౌకలకు సంబంధించి కనీసం ఐదు ఘటనలు నమోదయ్యాయి. వీటిలో డ్రోన్ దాడులు కూడా ఉన్నట్లు సమాచారం. తమ ఆంక్షలను ఉల్లంఘించే నౌకలకు హార్ముజ్ మార్గాన్ని పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ అధికారులు హెచ్చరిస్తున్నారు. చమురు ధరలను తగ్గించేందుకు అమెరికా, దాని మిత్రదేశాలు చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని పేర్కొంటున్నారు. హార్ముజ్ వద్ద వాణిజ్య నౌకలకు ముప్పు తీవ్రంగానే ఉందని జాయింట్ మారిటైమ్ ఇన్ఫర్మేషన్ సెంటర్ కూడా హెచ్చరించింది.

### దాడులు చేయాలా? ఆగాలా?

ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్య చేపట్టే అంశంపై ట్రంప్, నెతన్యాహు చర్చించినట్లు ఆక్సియోస్ కథనం వెల్లడించింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరించే ప్రయత్నాల్లో భాగంగా 'పికాక్స్ మౌంటెన్' ప్రాంతాన్ని యురేనియం శుద్ధి కేంద్రంగా ఉపయోగించే అవకాశం ఉందని ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్, సెంట్రల్ కమాండ్ నాయకత్వం సైనిక చర్యకు మద్దతిస్తున్నట్లు కథనం పేర్కొంది. అయితే ట్రంప్ సలహాదారుల్లో ఎక్కువమంది ఆర్థిక ఆంక్షలు, ఇతర ఒత్తిడి మార్గాలకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. దాడులపై ట్రంప్ తుది నిర్ణయం తీసుకోలేదని, నవంబర్ 3న జరిగే మధ్యంతర ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడి చేయబోమని ఆయన




ప్రకటించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. ట్రంప్, నెతన్యాహు మళ్లీ యుద్ధం ప్రారంభించే అంశంపై చర్చించారన్న వార్తలను వైట్‌హౌస్ అధికారి ఖండించారు. ఇరువురు నేతల మధ్య క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుగుతాయని నెతన్యాహు కార్యాలయం పేర్కొంది.

### ఎన్నికలే అసలు లెక్కా?

ఇజ్రాయెల్‌లో అక్టోబర్ 27న, అమెరికాలో నవంబర్ 3న ఎన్నికలు జరగనున్నాయి. ఇరాన్‌పై మళ్లీ దాడులు చేస్తే నెతన్యాహుకు రాజకీయంగా ప్రయోజనం కలగవచ్చన్న అంచనాలున్నా, ఇరాన్ ప్రతిదాడులతో ఎన్నికలు వాయిదా పడే ప్రమాదం ఉందన్న ఆందోళన కూడా ఉంది. అమెరికాలో యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగితే ట్రంప్ రిపబ్లికన్లకు ఎన్నికల్లో నష్టం వాటిల్లవచ్చు. అందుకే సైనిక చర్యపై ఆయన ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. అమెరికా ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగిస్తూ ఆర్థిక ఆంక్షలను కఠినతరం చేస్తోంది. హార్ముజ్ వద్ద ఇరాన్ కొత్త వ్యూహాలు, అమెరికా--ఇజ్రాయెల్ సైనిక సన్నద్ధత మధ్య ట్రంప్ తీసుకునే నిర్ణయం యుద్ధ భవిష్యత్తుతో పాటు ప్రపంచ చమురు ధరలు, ఎన్నికల రాజకీయాలపైనా ప్రభావం చూపనుంది.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ తెలుగు దినపత్రిక
BHARAT REPORTER రిపోర్టర్
గురువారం - 15 - అక్టోబర్ - 2026

# ముందస్తు నివారణ చర్యలు, జాగ్రత్తలు పాటిస్తే టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు



టైప్-2 డయాబెటిస్ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్న దీర్ఘకాలిక వ్యాధి. ఈ వ్యాధిలో శరీరం గ్లూకోజ్‌ను సరిగ్గా వినియోగించుకోలేకపోతుంది. ప్రధానంగా ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగడం లేదా శరీరం సరిపడా ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. సరైన నియంత్రణ లేకపోతే కిడ్నీ సమస్యలు, అంధత్వం, గుండె జబ్బులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కుటుంబ చరిత్ర టైప్-2 డయాబెటిస్‌కు ముఖ్యమైన రిస్క్ ఫ్యాక్టర్. తల్లిదండ్రులు లేదా సోదరులు ఈ వ్యాధితో బాధపడితే, కుటుంబంలోని ఇతరులకు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనికి జన్యుపరమైన కారణాలతోపాటు కుటుంబంలో ఒకే విధమైన ఆహార అలవాట్లు, జీవనశైలి కూడా కారణం అవుతాయి. ఇలాంటి కుటుంబాల్లో ఇన్సులిన్ రెసిస్టెన్స్ లేదా మెటబాలిక్ సమస్యలు ముందుగానే కనిపించే అవకాశం ఉంటుంది. అయితే కుటుంబ చరిత్ర ఉన్నా కూడా ముందస్తు జాగ్రత్తలతో ఈ వ్యాధిని నివారించడం లేదా ఆలస్యం చేయడం సాధ్యమేనని నిపుణులు చెబుతున్నారు.

## బరువును నియంత్రించాలి..

మొదటగా బరువును నియంత్రించడం చాలా ముఖ్యం. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామంతో ఆరోగ్యకరమైన బరువును నిర్వహించాలి. ప్రస్తుతం ఉన్న బరువులో కేవలం 5 నుంచి 7 శాతం తగ్గించినా టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ముఖ్యంగా పొట్ట చుట్టూ ఉండే కొవ్వు ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు ప్రధాన కారణం కాబట్టి దాన్ని తగ్గించడం అవసరం. రెండవది అధిక ఫైబర్, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి. పప్పులు, ఆకుకూరలు, గింజలు, పూర్తి ధాన్యాలు వంటి ఆహారాలు రక్తంలో చక్కెర శోషణను నెమ్మది చేస్తాయి. చక్కెర కలిగిన పానీయాలు, సోడాలు, జ్యూసులను తగ్గించి నీరు లేదా హెర్బల్ టీ వంటి వాటిని తీసుకోవడం మంచిది. ప్లేట్ మెథడ్ పాటించడం ద్వారా సమతుల ఆహారం తీసుకోవచ్చు.

## వ్యాయామం అవసరం..

మూడవది శారీరక చురుకుదనం పెంచాలి. వారానికి కనీసం 150 నిమిషాల మోస్తరు వ్యాయామం చేయాలి. అలాగే వారంలో రెండు సార్లు వెయిట్ ట్రైనింగ్ లేదా బాడీవెయిట్ వ్యాయామాలు చేయడం ద్వారా కండరాల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. నాలుగవది రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. ముఖ్యంగా 35 సంవత్సరాలకు పైబడినవారు లేదా ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, HbA1c వంటి పరీక్షలు చేయించుకోవాలి. ప్రీ-డయాబెటిస్ దశలోనే గుర్తిస్తే జీవనశైలిలో మార్పులతో పూర్తిగా నియంత్రించవచ్చు. అదనంగా రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా పర్యవేక్షించడం అవసరం. ఐదవది రోజువారీ అలవాట్లను మెరుగుపరచాలి. రోజుకు 7-9 గంటల నాణ్యమైన నిద్ర అవసరం. నిద్రలేమి ఇన్సులిన్, ఆకలి నియంత్రణ హార్మోన్లపై ప్రభావం చూపుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ముఖ్యం, ఎందుకంటే దీర్ఘకాలిక స్ట్రెస్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. యోగా, ధ్యానం, శ్వాసాభ్యాసాలు ఉపయుక్తంగా ఉంటాయి. అలాగే ధూమపానం మానేయడం చాలా అవసరం, ఎందుకంటే ఇది ఇన్సులిన్ ప్రభావాన్ని తగ్గిస్తుంది.

## ఆరోగ్యకరమైన జీవనశైలితో..

జన్యుపరమైన కారణాలు ఉన్నప్పటికీ అధిక బరువు, కూర్చునే జీవనశైలి, ఒత్తిడి, వయస్సు, Poly cystic Ovary Syndrome, అనారోగ్యకర ఆహారం, ధూమపానం, మద్యం వంటి అంశాలు కూడా టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి. కుటుంబ చరిత్ర ఉన్నవారు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా టైప్-2 డయాబెటిస్‌ను నియంత్రించవచ్చు లేదా దాని ప్రారంభాన్ని ఆలస్యం చేయవచ్చు. చిన్న చిన్న మార్పులు దీర్ఘకాలికంగా పెద్ద ఫలితాలను ఇస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# రోజూ టీ లేదా కాఫీ తాగితే మెదడు ఆరోగ్యంగా ఉంటుంది.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..



రోజువారీ జీవితంలో చాలా మందికి కాఫీ అంటే ఎనర్జీకి ప్రధాన ఆధారం. ఉదయం ఒక కప్పు కాఫీ లేకుండా రోజు ప్రారంభించలేని వారు కూడా ఉన్నారు. ఇప్పటికే కాఫీకి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసిన విషయమే. తాజాగా వచ్చిన ఒక అధ్యయనం ప్రకారం కాఫీ లేదా టీని మితంగా తీసుకోవడం డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గించి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని వెల్లడైంది. ఈ అధ్యయనాన్ని మాస్ జనరల్ బ్రిఘమ్, హార్వర్డ్ టీ.హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, బ్రాడ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంఐటీ అండ్ హార్వర్డ్ పరిశోధకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఫలితాలను జామా జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు నర్సెస్ హెల్త్ స్టడీ, హెల్త్ ప్రొఫెషనల్స్ ఫాలో-అప్ స్టడీ నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ఈ పరిశోధనలో మొత్తం 1,31,821 మంది పాల్గొన్నారు. వీరిని గరిష్టంగా 43 సంవత్సరాల పాటు పరిశీలించగా, సగటున 36.8 సంవత్సరాల ఫాలో-అప్ కొనసాగింది. ఈ కాలంలో 11,033 మందికి డిమెన్షియా వృద్ధి చెందినట్లు గుర్తించారు.

## 18 శాతం వరకు తగ్గిన డిమెన్షియా ప్రమాదం..

కాఫీ, టీ, డికాఫ్ కాఫీ వినియోగాన్ని ఆహార ప్రశ్నావళుల ద్వారా అంచనా వేసి, వయసు, వ్యాయామం, ధూమపానం, జన్యుపరమైన అంశాలు వంటి ఇతర ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అధ్యయనం ప్రధానంగా వెల్లడించిన విషయం ఏమిటంటే, కాఫీని ఎక్కువగా తీసుకునేవారిలో డిమెన్షియా ప్రమాదం సుమారు 18 శాతం వరకు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. అలాగే వీరిలో జ్ఞాపకశక్తి తగ్గుదల (కాగ్నిటివ్ డిక్లైన్) తక్కువగా ఉండటంతో పాటు, మెదడు పనితీరు మెరుగ్గా ఉన్నట్లు గుర్తించారు. టీ తాగే వారిలో కూడా ఇలాంటి ప్రయోజనాలే కనిపించాయి. అయితే డికాఫ్ కాఫీకి ఈ ప్రయోజనాలు కనిపించలేదు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, కాఫీ, టీ లోని కెఫీన్ ఈ రక్షణాత్మక ప్రభావానికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు. అయితే దీనిపై మరింత పరిశోధన అవసరమని వారు స్పష్టం చేశారు. అలాగే జన్యుపరమైన ప్రమాదం ఎక్కువగా ఉన్నవారిలో కూడా ఈ ప్రయోజనాలు సమానంగా కనిపించాయి. రోజుకు 2-3 కప్పుల కాఫీ లేదా 1-2 కప్పుల టీ తీసుకోవడం ఉత్తమ మోతాదుగా ఈ అధ్యయనం సూచిస్తోంది. దీనికంటే ఎక్కువ తీసుకున్నా పెద్దగా హానికరం కాలేదని కూడా పరిశోధకులు పేర్కొన్నారు.

## డిమెన్షియా కేసులు పెరిగే అవకాశం..

భారతీయుల దృష్టిలో చూస్తే టీ (చాయ్) చాలా మందికి రోజువారీ అలవాటు. ఇది కేవలం పానీయం మాత్రమే కాకుండా సంస్కృతిలో భాగం. 2050 నాటికి డిమెన్షియా కేసులు గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనాలు చెబుతున్నాయి. నగర జీవనశైలిలో ఒత్తిడి, కాలుష్యం, కూర్చునే పనులు ఎక్కువగా ఉండటం వల్ల ఈ ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాఫీ లేదా టీని మితంగా తీసుకోవడం ఒక చిన్న ఉపయోగకరమైన మార్గంగా మారే అవకాశాలు ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే దీనితో పాటు వ్యాయామం, సరైన నిద్ర, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండే ఆహారం, ఉదాహరణకు పసుపు, ఆకుకూరలు వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం కూడా చాలా అవసరం. కాఫీ లేదా టీ ఒక్కటే పరిష్కారం కాదు కానీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకునే పజిల్‌లో ఒక ముఖ్యమైన భాగంగా ఉపయోగపడే అవకాశాలు ఉంటాయని సైంటిస్టులు సూచిస్తున్నారు

# రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే శరీరంలో నిజంగా ఏం జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? చాలా మంది ఇది కేవలం ఆకలి తగ్గడానికే సహాయపడుతుందని భావిస్తారు. కానీ శరీరంలో జరిగే మార్పులు అంతకంటే చాలా పెద్దవిగా ఉంటాయి. నిద్రకు ముందు పొట్టకు సరైన విశ్రాంతి ఇచ్చినప్పుడు, శరీరం జీర్ణక్రియపై కాకుండా రిపేర్ (పునరుద్ధరణ) పనులపై దృష్టి పెడుతుంది. దీని వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) రిథమ్ నుంచి నిద్ర ప్యాటర్న్ వరకు అనేక మార్పులు జరుగుతాయి. రాత్రిపూట త్వరగా తినడం వల్ల శరీరంలో జరిగే మార్పుల గురించి వైద్యులు వివరిస్తున్నారు. మొదటగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల జీర్ణవ్యవస్థ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కూడా పని చేస్తూనే ఉంటుంది. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, రాత్రి భోజనం ఆలస్యంగా చేయడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది, ఆమ్లత్వం (ఆసిడిటీ) పెరుగుతుంది.

## సులభంగా బరువు తగ్గవచ్చు..

అయితే త్వరగాఆ భోజనం చేస్తే గట్ ఒక నియమిత రిథమ్‌కి అలవాటు పడుతుంది. దీంతో ఉబ్బరం, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే నిద్ర నాణ్యత సహజంగా మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరం యాక్టివ్‌గా పనిచేయాల్సి వస్తుంది. హార్ట్ రేట్, శరీర ఉష్ణోగ్రత పెరుగుతాయి. దీంతో నిద్రపోవడం కష్టమవుతుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ స్లీప్ మెడిసిన్ ప్రకారం, నిద్రకు ముందు భోజనానికి కనీసం 2-3 గంటలు వ్యవధి ఉండాలి. దీని వల్ల



రాత్రి మధ్యలో లేవడం తగ్గుతుంది. మూడు నెలల్లో ఇది సహజ నిద్ర చక్రాన్ని బలోపేతం చేస్తుంది.అదే విధంగా ఆకలి హార్మోన్లు సమతుల్యం అవుతాయి.

రాత్రి ఆలస్యంగా తినడం వల్ల గ్రెలిన్, లెప్టిన్ అనే ఆకలి నియంత్రణ హార్మోన్లు అసమతుల్యం అవుతాయి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ అధ్యయనం ప్రకారం, రాత్రి ఆలస్యంగా తినడం వల్ల మరుసటి రోజు ఎక్కువ ఆకలి వేస్తుంది. అయితే రాత్రిపూట త్వరగా తింటే హార్మోన్లు మళ్లీ సహజ స్థితికి వస్తాయి, అనవసరంగా తినాలనిపించడం తగ్గుతుంది. అంతేకాకుండా బరువు, మెటబాలిజం మెరుగవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల అదనపు కాలరీలు శరీరంలో చేరుతాయి.

## డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు..

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి, శరీరం నిల్వ ఉన్న ఎనర్జీని సరిగ్గా వినియోగించుకోవడం మొదలుపెడుతుంది. కొందరికి ప్రత్యేకంగా డైట్ చేయకపోయినా క్రమంగా బరువు తగ్గడం కనిపిస్తుంది. అలాగే గట్ మైక్రోబయోమ్ (మంచి బ్యాక్టీరియా) మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తింటే గట్‌లోని మంచి బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. రాత్రి విరామం ఇవ్వడం వల్ల ఈ బ్యాక్టీరియా పునరుద్ధరణకు సమయం దొరుకుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గడం, ఇమ్యూనిటీ బలపడడం జరుగుతుంది. మల విసర్జన క్రమబద్ధంగా మారుతుంది. వీటితో పాటు ఆసిడ్ రిఫ్లక్స్ తగ్గుతుంది. రాత్రి తిన్న వెంటనే పడుకోవడం వల్ల గుండెల్లో మంట (ఆసిడ్ రిఫ్లక్స్) ఎక్కువగా ఉంటుంది. అయితే త్వరగా భోజనం చేస్తే జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గి ఈ సమస్యలు క్రమంగా తగ్గుతాయి. అయితే రాత్రి భోజనం త్వరగా చేయడం వల్ల లాభాలు చాలా త్వరగా ప్రారంభమై క్రమంగా పెరుగుతాయి. చిన్న అలవాటు మార్పు కూడా శరీర ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపగలదని నిపుణులు తెలియజేస్తున్నారు

# అదే జరిగితే అంతరిక్షంలో చెత్తంతా మాయం!




మీకు తెలుసా? భూమి చుట్టూ ఉపగ్రహాలు తిరిగే కక్ష్యలో బోలెడంత చెత్త పేరుకుపోయిందని?. పనిచేయని శాటిలైట్లు, రాకెట్ భాగాలు... నట్లు, బోల్టుల్లాంటివి 68 ఏళ్లుగా పోగుపడుతున్నాయని?. అర్జంటుగా తీసేయకపోతే.. కొత్తగా వచ్చి చేరే శాటిలైట్లకు ప్రమాదమని?. ఈ పని చేసేందుకు స్టార్టప్ కంపెనీ 'కాస్మో సర్వ్' అన్ని సిద్ధం చేసుకుని రెడీ అవుతోందని?.. అవునండి ఇది నిజం. 1957లో మొట్టమొదటి ఉపగ్రహం స్పుట్నిక్ ప్రయోగంతోనే అంతరిక్షంలో ఈ చెత్త సమస్య కూడా మొదలైంది. ఏళ్లు గడుస్తున్న కొద్దీ అంతకంతకూ పెరుగుతూ వచ్చింది కూడా. తాజా లెక్కల ప్రకారం.. భూమి చుట్టూ వేర్వేరు కక్ష్యల్లో ఇప్పుడు కొన్ని లక్షల సంఖ్యలో వస్తువులు పడి ఉన్నాయి. వీటిల్లో పనిచేయని ఉపగ్రహాలు మాత్రమే కాదు.. విడిభాగాలు, సౌరఫలకాలు, నట్లు, బోల్టుల్లాంటివి కూడా ఉన్నాయని అంచనా. అయితే ఏంటి? అంటున్నారా?..

సింపుల్.. ఇంకొన్ని ఏళ్లు గడిస్తే కొత్త ఉపగ్రహాలు తిరిగేందుకు స్థలం ఉండదు. ఒకవేళ ప్రయోగించినా.. ఇప్పటికే అక్కడ పోగుపడి ఉన్న వ్యర్థాల్లో ఏదో ఒకటి ఢీకొనే అవకాశాలు పెరుగుతాయి. అందుకే వీటిని అర్జంటుగా తొలగించాల్సిన అవసరం ఏర్పడింది. రెండు మూడు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి కానీ... మా కంపెనీ 'కాస్మో సర్వ్' ఒక్క దెబ్బకు రెండు పిట్టలన్నట్లు ఒక్కసారి ప్రయోగిస్తే వంద ఉపగ్రహాలను లేదంటే భాగాలను తొలగించేస్తుంది అంటున్నారు చిరంజీవి ఫణీంద్ర. ఇస్రోలో పద్నాలుగేళ్లు పనిచేసి.. అంతరిక్ష వ్యర్థాలపై ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన కమిటీలో భారత్‌కు ప్రాతినిథ్యం వహించారీ చిరంజీవి ఫణీంద్ర. అంతరిక్ష వ్యర్థాల తొలగింపు అవసరాన్ని.. అందులోని వ్యాపారాన్ని గుర్తించిన ఈ శాస్త్రవేత్త గత ఏడాది ఆగస్టులో 'కాస్మోసర్వ్'ను ఏర్పాటు చేశారు. భూమి చుట్టూ తిరుగుతున్న వ్యర్థాలను ఒడిసిపట్టుకుని.. భూ వాతావరణంలోకి పంపేసి మండిపోయేలా చేసేందుకు అద్భుతమైన టెక్నాలజీ ఒకదాన్ని అభివృద్ధి చేశారు. దేశంలోనే పేరెన్నికగన్న ఐఐటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలతో కూడిన బృందం ఇప్పటికే ఈ టెక్నాలజీ నమూనాలను తయారు చేసింది. అన్ని సవ్యంగా సాగితే అతి తొందరలోనే ఈ టెక్నాలజీ పనితీరును పరిశీలించే ప్రయోగమూ జరుగుతుందని చిరంజీవి ఫణీంద్ర 'సాక్షి.కాం'తో మాట్లాడుతూ చెప్పారు.

## రొబోటిక్ చేతులు... ఓ మదర్ డిపో!

అంతరిక్ష వ్యర్థాల తొలగింపునకు కాస్మోసర్వ్ అభివృద్ధి చేసిన టెక్నాలజీ చాలా వినూత్నమైంది. ప్రధానంగా రెండు భాగాలుంటాయి. ఒకటేమో రివైవర్. గంటకు కొన్ని వేల కిలోమీటర్ల వేగంతో తిరుగుతున్న ఉపగ్రహాల దగ్గరకు వెళ్లి... నాలుగు సాఫ్ట్ రోబో చేతుల సాయంతో ఒడిసిపట్టుకుని.. భూమి వాతావరణం అంచుల్లోకి తీసుకొచ్చి వదిలివేయడం దీని పని. ఈ పని మళ్లీ మళ్లీ చేయగలదీ రివైవర్. ఇంధనం ఖర్చయిపోతే.. మళ్లీ నింపుకునేందుకు ఉపయోగించేదే 'మదర్ క్రాఫ్ట్'. సుమారు మూడు టన్నుల బరువుండే మదర్ క్రాఫ్ట్‌లో 2500 కిలోల వరకూ ఇంధనం ఉంటుందని ఫణీంద్ర తెలిపారు. మదర్ క్రాఫ్ట్‌తోపాటు, రివైవర్‌ను ప్రయోగించిన తరువాత... ఈ వ్యవస్థ దానంతట అదే పనిచేస్తుందని చెప్పారు. ఒకదాని తరువాత ఒకటిగా రివైవర్ సుమారు వంద వరకూ ఉపగ్రహాలు/భాగాలను పట్టుకుని వాతావరణంలోకి విడుదల చేయగలదని వివరించారు.

## ప్రమాదం కాదా?..

అస్సలు కాదంటారు ఫణీంద్ర. చిన్న చిన్న వస్తువులు భూ వాతావరణంలోకి ప్రవేశించిన వెంటనే అక్కడి రాపిడికి మండిపోతాయని, కొంచెం పెద్దసైజున్నవైతే.. అవి పసఫిక్ మహా సముద్రంలో మానవ సంచారం అస్సలు లేని 'పాయింట్ నిమో' వద్ద పడేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అంతేకాకుండా... ఇతర మార్గాలతో పోలిస్తే తాము అభివృద్ధి చేసిన టెక్నాలజీ సాయంతో అంతరిక్ష వ్యర్థాల తొలగింపు పది రెట్లు చౌక అని చెప్పారు. గత 68 ఏళ్లలో వివిధ దేశాలు మొత్తం 20 వేల ఉపగ్రహాలను ప్రయోగిస్తే.. రానున్న ఐదేళ్లకాలంలోనే ఇంకో యాభై వేల ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరబోతున్నాయని, ఫలితంగా వ్యర్థాల తొలగింపు మరింత ముఖ్యం కానుందని ఫణీంద్ర వివరించారు. వంద ఉపగ్రహ ప్రయోగాలు జరిగితే అందులో విజయవంతమయ్యేవి 60 శాతం వరకూ మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయని, ఇలాంటి వ్యర్థాలను ప్రయోగించిన ఐదేళ్లలోపు తొలగించాలని అమెరికా ఇటీవలే చేసిన కొత్త చట్టం కారణంగా పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారనుందని అన్నారు. ఇంకో లెక్క ప్రకారం 2031 నాటికల్లా అంతరిక్ష వ్యర్థాల తొలగింపు, ఇతర ఇన్-ఆర్బిట్ సర్వీసుల మార్కెట్ ఏకంగా 1430 కోట్ల డాలర్ల స్థాయికి చేరనుందని చెప్పారు.

## భారతదేశ లక్ష్యలకు అనుగుణంగా..

అంతర్జాతీయ అంతరిక్ష రంగంలో ప్రస్తుతం భారత? వాటా కేవలం రెండు శాతం మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వం దీన్ని ఎనిమిది శాతానికి పెంచేందుకు ప్రయత్నిస్తోందని చిరంజీవి ఫణీంద్ర తెలిపారు. అంతరిక్ష రంగానికి సంబంధించిన నిబంధనలను సడలించి, ప్రైవేట్ కంపెనీలకు చోటు కల్పించిన నేపథ్యంలో కాస్మోసర్వ్ అంతరిక్ష వ్యర్థాల తొలగింపు మార్కెట్‌లో గణనీయమైన వాటాను పొందే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా రివైవర్‌ను అంతరిక్షంలో పరీక్షించేందుకు సిద్ధంగా ఉన్నామని.. ఇంకో రెండేళ్ల కాలంలో వ్యర్థాల తొలగింపునకు సంబంధించిన తొలి ప్రయోగం జరగవచ్చునని చెప్పారు.

# పేలనున్న సూపర్‌నోవా!



అంతరిక్ష వీధిలో మరో తారకు ఆయువు మూడింది. అంతర్ధానానికి అతి సమీపానికి చేరింది. ఆ నక్షత్రం పేరు బెటెల్‌గేస్. ఓరియన్ నక్షత్రమండలంలో అత్యంత ప్రకాశవంతమైన తార ఇదే. బెటెల్‌గెస్ ఓ రెడ్ సూపర్‌జెయింట్ స్టార్. అంటే ఆయుఃప్రమాణం దాదాపుగా ముగింపుకు వచి?చన నక్షత్రమన్నమాట. అయితే కొన్ని దశాబ్దాలుగా అంతరిక్ష శాస్త్రవేత్తలను ఆకర్షిస్తోంది. ఎందుకంటే అంత పెద్ద నక్షత్రమై ఉండి కూడా ఇది చూసేందుకు ఓ తోకచుక్క మాదిరిగా కనిపిస్తూ ఉంటుంది. దాని ఒక కొస నుంచి తోక మాదిరిగా వాయుసమూహం సుదూరాల దాకా విస్తరించి ఉండటమే ఇందుకు కారణం. బహుశా ఇప్పటికే ఉనికిని కోల్పోయిన మరో నక్షత్రం తాలూకు శక్తిని కూడా బెటెల్‌గెస్ అందిపుచ్చుకుందని సైంటిస్టులు అంచనా వేస్తున్నారు. భారీ తారలు తమ చుట్టూ ఉన్న సంక్లిష్ట వ్యవస్థలతో ఎలా ప్రతిక్రియ జరుపుతాయో తెలుసుకునేందుకు బెటెల్‌గెస్ ఉదంతం బాగా ఉపయోగపడుతోందని వారంటున్నారు. ఈ నక్షత్రం సూపర్‌నోవాగా మారి అతి త్వరలో పేలిపోనుందని హబుల్ టెలిస్కోప్ తాజాగా ధ్రువీకరించింది. అది ఎప్పుడు జరగొచ్చన్నది వీలైనంత కచి?చతంగా అంచనా వేసేందుకు సైంటిస్టులు ప్రయతి?నస్తున్నారు.

ఏమిటా తోక?: బెటెల్‌గెస్ తాలూకు 'తోక'ఇప్పుడు శాస్త్రవేత్తల నడుమ హాట్ టాపిక్‌గా మారింది. నక్షత్రం నుంచి అది అస్తవ్యస్తంగా సుదూరాల దాకా పొడుచుకుని వచి?చనట్టుగా కనిపిస్తోంది. హబుల్ టెలిస్కోప్ తాలూకు అతి శక్తిమంతమైన పరారుణ ఇమేజింగ్ సాయంతో ఈ తోక ఆనుపానులను సైంటిస్టులు తాజాగా అతి స్పష్టంగా కనిపెట్టారు. ఈ తోక ప్రాంతం మరో నక్షత్రం ప్రభావానికి, దాని గురుత్వాకర్షణ శక్తికి లోనవుతోందని, అందుకే అస్తవ్యస్తంగా వంపులు తిరుగుతున్నట్టుగా కనిపిస్తోందని వివరించారు. "ఆ తార స్పష్టంగా హబుల్ కంటికి చిక్కకపోయినా దాని ప్రభావం మాత్రం సుస్పష్టం. ఎందుకంటె బెటెల్‌గెస్ నుంచి బయటికి వెరజిమ్ముతున్న ప్రతి పదార్థమూ బయటి శక్తి ద్వారా ఒకరకమైన బలమైన లాగుడుకు లోనవుతోంది. ౘికవిచిత్రమైన ఆకారాలు దాలుస్తోంది"అని వారు చెప్పుకొచ్చారు.

ఎందుకంత ప్రాధాన్యం?: బెటెల్‌గెస్ తోక తాలుకు స్వరూప స్వభావాలను సరిగా అర్థం చేసుకోవడం చాలా కీలకంగా మారనుంది. ఇప్పటిదాకా మిస్టరీగానే ఉన్న ఆస్ట్రోఫిజిక్స్ తాలూకు పలు చిక్కుముడులను విప్పడంలో ఇది ఎంతగానో దోహదపడవచ్చన్నది సైంటిస్టుల ఆశాభావం. అంతేగాక ఇలాంటి భారీ నక్షత్రాలు సూపర్‌నోవాగా మారి పేలినప్పుడు వాటినుంచి బయటికి విరజిమ్మే మూలకాలు, పదార్థాలు అంతరిక్షన్ని మరింత సుసంపన్న చేస్తాయని చెబుతున్నారు. నిజానికి బెటెల్‌గెస్ ప్రవర్తన, దాని తీరుతెన్నులు ఇటీవలి కాలం దాకా సైంటిస్టులను బాగా తికమక పరిచాయి. ముఖ్యంగా 2019ఉ20 నడుమ అది ఉన్నట్టుండి పూర్తిగా కాంతివిహీనంగా మారిపోయి అందరినీ ఆశ్చర్యపరిచింది! "అందుకే ఈ భారీ నక్షత్రం గురించి తెలుసుకుంటున్న కొద్దీ మరిన్ని కొత్త విషయాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇది నిజంగా గొప్ప విషయం"అని సైంటిస్టులు చెబుతున్నారు.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH-515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016